ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 30-08-2026 పేజీలు : 16

# బాలింత మృతి

## వైద్యులు, నర్సులపై కేసు నమోదు



- ఎనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత ఆడబిడ్డ జననం..
- అంతలోనే విషాదం తీవ్ర రక్తస్రావంతో సూర్యాపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నాగమణి మృతి
- మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు

10 పేజీలో...

# బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో
# అక్రమ నిర్మాణాలపై కొరడా

- పభుత్వ స్థలాల్లో వెలిసిన షట్టర్ల తొలగింపు
- అనుమతులు, సెట్‌బ్యాక్‌లు లేకుండా నిర్మించిన భవనం కూల్చివేత



బౌరంపేట్ ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బరంపేట్ ఇందిరమ్మ కాలనీలో అక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. కాలనీలోని పార్కు సమీపంలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన షట్టర్లను జేసీబీ సహాయంతో తొలగించారు. నిబంధనలు బేఖాతర్ చేస్తూ నిర్మాణం: ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా, తప్పనిసరిగా పాటించాల్సిన సెట్‌బ్యాక్‌లు లేకుండా నిర్మిస్తున్న మరో భవనాన్ని అధికారులు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిర్మాణాన్ని పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భాగాలను జేసీబీతో కూల్చివేశారు. ఈ చర్యల్లో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్, ఏసీబీ శ్రీనివాస్‌తో పాటు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం, భవన నిర్మాణ నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే భవిష్యత్తులోనూ ఇదే తరహా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి



- 1000 రోజుల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- చేవెళ్ల ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

చేవెళ్ల, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేసిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు.

13 పేజీలో...

## పెద్దమ్మనగర్‌లో రూ.1.12 కోట్ల అభివృద్ధి పనులు

2 లో...

## మేయర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ధన్ పాల్



4 లో...

# మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం



- ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- ఎంపీ ల్యాడ్స్ నిధులతో అభివృద్ధికి బాటలు
- రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డుకు శిలాఫలకం ఆవిష్కరణ

చేవెళ్ల, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు.

10 పేజీలో...

# నిజాంపేట్‌లో 'స్కిన్ అటెలిర్' ఆసుపత్రి ప్రారంభం

- ఆధునిక చర్మ వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి.. మంత్రి శ్రీధర్‌బాబు



నిజాంపేట్, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'స్కిన్ అటెలిర్ హాస్పిటల్' ప్రారంభోత్సవం శనివారం ఘనంగా జరిగింది. డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కుమార్తె ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్‌రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఆసుపత్రిని పరిశీలించిన ముఖ్య అతిథులు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆధునిక వైద్య సదుపాయాలతో నాణ్యమైన చర్మ వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఆసుపత్రి విజయవంతంగా కొనసాగుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 35 ఏళ్ల విద్యుత్ సేవలకు నేడు వీడ్కోలు

**- పదవీ విరమణ పొందనున్న బి. వేణుగోపాల స్వామి**

**అంకితభావంతో అందించిన సేవలు అభినందనీయం: రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు ఎం.డి. షౌకత్ పాషా**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): తెలంగాణ విద్యుత్ ప్రసార సంస్థలో 35 ఏళ్లపాటు అంకితభావంతో సేవలందించిన బి. వేణుగోపాల స్వామి నేడు పదవీ విరమణ పొందనున్నారు. షాపూర్‌నగర్‌లోని 220/132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో ఏడీగా విధులు నిర్వహించిన ఆయన విద్యుత్ రంగంలో తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. వేణుగోపాల స్వామి పదవీ విరమణ సందర్భంగా తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. షౌకత్ పాషా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మూడు దశాబ్దాలకు పైగా సాగిన ఉద్యోగ ప్రస్థానంలో సంస్థ పట్ల నిబద్ధతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యుత్ సంస్థ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు, సహచర ఉద్యోగులతో కలిసి పనిచేసిన తీరు స్ఫూర్తిదాయకమని షౌకత్ పాషా పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ప్రారంభమయ్యే నూతన జీవిత ప్రయాణం ఆరోగ్యం, ఆనందం, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. బి. వేణుగోపాల స్వామికి తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల యూనియన్ తరఫున హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు

అక్కన్నపేట, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): భారత దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసి, క్రీడారంగంలో ఎనలేని సేవలందించిన ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకుడు జీ= తెలిపారు. దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన మేజర్ ధ్యాన్ చంద్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. భారత క్రీడాకారులకు, క్రీడాభిమానులకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రసవాల సంఖ్యను పెంచాలి

### గండీడ్ ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



గండీడ్ అగస్టు 29 (విజన్ ఆంధ్ర : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు శనివారం తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా వాక్సిన్ నిల్వలు మందులు ఆరోగ్య నిర్ధారణ సేవలు( ల్యాబ్ సర్వీసెస్), సిబ్బంది హాజరు వివరాలు, ఆస్పత్రిలోని పరిశుభ్రతను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలను పెంచాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై మరింత నమ్మకం కల్పించాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో డా. రాజు, డా. పులివిద్య, సుభాష్ చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు

# నూతన ఎంపీడీవోకి ఘన సన్మానం



నల్లబెల్లి, ఆగస్ట్ 29(విజన్ ఆంధ్ర): నల్లబెల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పింగిలి రమణారెడ్డిని శనివారం తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి, సామాజిక ఉద్యమ నేత బట్టు సాంబయ్య, ఎమ్మార్పీఎస్ మండల కమిటీ మాజీ అధ్యక్షుడు, దళిత రత్న అవార్డు గ్రహీత పరికిరత్నం మాదిగ ఘనంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ........, గత ఐదు మాసాలుగా నల్లబెల్లి మండలానికి రెగ్యులర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి లేకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. నర్సంపేట ఎంపీడీవోను ఇన్‌చార్జిగా నియమించడం వల్ల అనేక పరిపాలనా సమస్యలు తలెత్తాయని పేర్కొన్నారు. నల్లబెల్లి మండలానికి రెగ్యులర్ ఎంపీడీవోను నియమించాలని అనేకమార్లు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞాపన పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి మండలానికి రెగ్యులర్ ఎంపీడీవోను నియమించినందుకు జిల్లా కలెక్టర్ సత్య శారదకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీడీవో గ్రామపంచాయతీలలో పేరుకుపోయిన వివిధ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ అధికారిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న గ్రామ కార్యదర్శులకు ఎప్పటికప్పుడు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అలాగే నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా ప్రత్యేక కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారక్కపేట గ్రామ సర్పంచ్ దండం సంపత్, రంగాపురం గ్రామ కార్యదర్శి రామారావు, వికలాంగుల హక్కుల పోరాట సమితి మాజీ మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మనగర్‌లో రూ.1.12 కోట్ల అభివృద్ధి పనులు

**- సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

**- మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం**

**- 12 ఏళ్లలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం**

**- బస్తీ అభివృద్ధికి మరింత సహకారం: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ పరిధిలోని 125వ డివిజన్ పెద్దమ్మనగర్‌లో సుమారు రూ.1.12 కోట్ల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

**ప్రజల అవసరాలే ప్రథమ లక్ష్యం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను తీర్చడమే తమ ప్రథమ లక్ష్యమని, అభివృద్ధికి అత్యంత



ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తూ కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

**12 ఏళ్లలో పలు సమస్యలకు పరిష్కారం**

పెద్దమ్మనగర్ బస్తీలో గత 12 ఏళ్ల కాలంలో తాగునీటి సౌకర్యం, భూగర్భ డ్రైనేజీ వంటి పలు మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తాజాగా రూ.1.12 కోట్ల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లోనూ పెద్దమ్మనగర్ బస్తీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.

**నాణ్యతతో పనులు పూర్తి చేయాలి**

ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

**స్థానికుల హర్షం**

పెద్దమ్మనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన జరగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. బస్తీలో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పెద్దమ్మనగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండుగుల నవీన్, ఉపాధ్యక్షులు దస్తగిరి ఖాన్, మనోహర్, ప్రధాన కార్యదర్శి రమేష్, సంయుక్త కార్యదర్శి జి.ఎస్.శ్రీనివాస్, కోశాధికారి ఎం.డి.ఆరిఫ్, కె.రాము, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎస్.గోపాల్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు విజయరామ్‌రెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, సాయిబాబా, నాగేష్, సుంకరి చందు, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, మూసాఖాన్, బోయిని మహేష్, చిన్న చౌదరి, బాబీ చౌదరి, ప్రసాద్, శ్రావణ్, అరుణ్, రాములు గౌడ్, శివా నాయక్, సమ్మయ్య యాదవ్, ఆసిఫ్, హమీద్ తదితరులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పంపిణీలో జాప్యం వద్దు!

– సెప్టెంబర్ వరకు బియ్యం పంపిణీ చేయాలి
– మూసివేసిన రేషన్ షాపులను తెరిపించి సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

నిజాంపేట్, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): నిజాంపేట్ సర్కిల్ పరిధిలో రేషన్ బియ్యం పంపిణీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఆగస్టు నెలకు సంబంధించిన రేషన్ బియ్యంతోపాటు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ నెలకు సంబంధించిన బియ్యాన్ని కూడా సక్రమంగా పంపిణీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ సందర్భంగా సీఐటీయూ బాచుపల్లి మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో కొన్ని రేషన్ షాపులు మాత్రమే తెరిచి బియ్యం పంపిణీ చేస్తున్నాయని, మరికొన్ని షాపులు మూసివేసి ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రేషన్ కోసం ఒక షాపు నుంచి మరో షాపుకు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంఖ్యకు అనుగుణంగా సర్కిల్ పరిధిలో తగినన్ని రేషన్ షాపులు ఏర్పాటు చేసి, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సకాలంలో రేషన్ బియ్యం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. బియ్యం పంపిణీ చేయకుండా ఇష్టానుసారంగా షాపులు మూసివేస్తున్న డీలర్లపై విచారణ జరిపి, నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఈ–కేవైసీ పేరుతో ఇబ్బందులు వద్దు**

ఈ–కేవైసీ ప్రక్రియ పేరుతో ప్రజలను అనవసరంగా ఇబ్బందులకు గురిచేయకుండా తగినంత సమయం ఇవ్వాలని సంతోష్ కోరారు. రేషన్ బియ్యం పంపిణీ సమయాన్ని పెంచి వృద్ధులు, మహిళలు, కార్మికులు, ఇతర ప్రజలు సౌకర్యవంతంగా రేషన్ పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ బియ్యం పంపిణీ కేంద్రాల వద్ద ప్రజలను అనవసరంగా తిప్పడం, ఇబ్బందులకు గురిచేయడం, షాపులను మూసివేయడం వంటి చర్యలను సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ప్రజలకు రేషన్ బియ్యం సక్రమంగా అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజలకు రేషన్ బియ్యం అందించడం ప్రభుత్వ బాధ్యతని, నిజాంపేట్ సర్కిల్ పరిధిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది.

# లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

తలకొండపల్లి , ఆగస్టు 29( విజన్ ఆంధ్ర ); తలకొండపల్లిలోని అక్షర స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాష అభివృద్ధికి చేసిన విశిష్ట కృషిని స్మరించుకున్నారు. తెలుగు భాషను ప్రజలకు మరింత సులభంగా, సహజంగా అందించేందుకు ఆయన వ్యావహారిక భాషోద్యమానికి బలమైన పునాది వేశారు. పుస్తకాలలో, విద్యా రంగంలో కఠినమైన గ్రాంథిక భాషకు బదులుగా ప్రజలు రోజువారీ జీవితంలో మాట్లాడే వ్యావహారిక తెలుగును ప్రోత్సహించారు.

తెలుగు బోధనలో సరళమైన భాషను ఉపయోగించాలని, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్య అందించాలని ఆయన కృషి చేశారు. ముఖ్యంగా గ్రాంథిక భాష––వ్యావహారిక భాష మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు గిడుగు చేసిన పోరాటం తెలుగు భాషా చరిత్రలో కీలకమైనదిగా పేర్కొన్నారు. గిరిజనుల భాషలు, సంస్కృతి, జీవన విధానంపై కూడా ఆయన అధ్యయనం చేసి వారి భాషా పరిరక్షణకు కృషి చేశారు.

కార్యక్రమంలో తెలుగు భాష గొప్పతనం, మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాతృభాషపై ప్రతి ఒక్కరూ గర్వం కలిగి ఉండాలని, భావితరాలకు తెలుగు భాషను సజీవంగా అందించేందుకు కృషి చేయాలని



పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లయన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత, గిడుగు రామమూర్తి పంతులు చూపిన మార్గంలో మాతృభాషను సరళంగా, సహజంగా ఉపయోగిస్తూ భావితరాల్లో తెలుగు భాష పై అభిమానం పెంపొందించాలని ఆయన అన్నారు. లయన్ గంగుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు భాషను కేవలం ఒక సబ్జెక్టుగా కాకుండా తమ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా భావించాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ క్లబ్ సెక్రటరీ లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, లయన్ డి. మోహన్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు అఖిల, రాధిక, స్వాతి, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణకాంత్, దీప్తి, మమత, లక్ష్మి, ఉమాదేవి, స్కూల్ స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు ధృతిక, పరమేష్‌తో పాటు ఇతర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద హైస్కూల్‌లో ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలు



సారంగాపూర్, 29 ఆగస్టు (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ ఆటలు ఆడి నేషనల్ స్పోర్ట్స్ డే ఘనంగా జరుపుకున్నా రు. విద్యార్థులు పరస్పరం బహుమతులు అందజేసుకుంటూ సోదరభావాన్ని చాటారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నేరెళ్ల ఉషారాణి, మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని నేషనల్ స్పోర్ట్స్ డే గా జరుపుకుంటారని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే విద్యార్థులకు చదువుతోపాటు ఆటలపై కూడా ఆసక్తి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జోర్దార్ గ కొనసాగిన శ్రీ లక్ష్మీ నరసింహ (పడాల)స్వామి




**బాల్కొండ (నిజామాబాదు జిల్లా విజన్ ఆంధ్ర (ఆర్. సి ) ఆగస్ట్ 29:- శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా నిజామాబాదు జిల్లా బాల్కొండ లో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ (పడాల)స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుండే శ్రీ లక్ష్మీ నరసింహ (పడాల)స్వామి**

**స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు.**

**" యేన లక్ష్మి నర్సింహా సదా బావే స్థాప్యతే పూజ్యతే భృశమ్ | తస్య కార్యం లక్ష్మి నర్సింహా స్వకార్యమివ పశ్యతి ||**

"ఎవని చేత లక్ష్మీ నరసింహుడు బావములో స్థాపించబడునో, పూజించబడునో అతని యొక్క పనిని తన పనిగా భావించి నెరవేర్చును. బాల్కొండ లో 118 (2024 నాటికి) సంవత్సరాల క్రితం రాజాచారి అనే వేద బ్రాహ్మ ణుడు ఒక "శాఘా" పెట్టెలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి విగ్రహా లను నెత్తిమీద మోస్తూ హిందూ దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రశ్రీ కాశి నుండి కాలినడకతో బయలుదేరి దేశ సంచారం చేస్తూ అల్లకొండ (బాల్కొండ)కు శ్రావణ మాసం పౌర్ణమి కంటే ముందు రోజు బాల్కొండ లోని వేద బ్రాహ్మ ణులు నివసించే వీధిలోకి వచ్చి "ఉసిరి చెట్టు" నీడలో తలపై ఉన్న విగ్రహాలను దింపి ఆనాటి సంధ్య సమయంలో పూజా నంతరం రాత్రి "ఉసిరి చెట్టు" వట వృక్షం కిందే నిద్రించడంతో రాజాచారి గాఢ నిద్రలో ఉండగా స్వప్నం లో " అల్లకొండ ప్రజానికశీ "ప్లేగు" వ్యాధి తో బాధ పడుతూ ఉన్నారని అల్లకొండ ప్రజల్ని రక్షించడానికి తాను అల్లకొండ పొలిమేరలోని " మూల మలుపు ఉన్న కొండ గుహల్లో "పెద్ద బండ రాయిపై వెలిశానని

కొండ గుహల నుండి ఊర్లోకి నా విగ్రహాలతో "జెండా"తో ఊరే గించాలని, పైగా ఊర్లో ప్రజలు అందరూ నా కొండ చుట్టూ 10 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తే "ప్లేగు" వ్యాధి నుండి ప్రజల్ని రక్షిస్తా నని,ఉసిరి చెట్టు కిందే "శాఘా" పెట్టెలో తెచ్చిన నా విగ్రహాలను ప్రతిష్టించాలని స్వప్నం లో ఆదేశించ టంతో రాజాచారి తనకు శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి స్వప్నంలో వచ్చిన వృతాశీతం అంతయు అల్లకొండ గ్రామ పురోహితులైన శంకరం పంతులు తెలుపగా శ్రవణ పౌర్ణమి రోజే విగ్రహ ప్రతి ష్టాపన చేసారని,ఉసిరి చెట్టు సమీపశీలోనే రాతి కట్టడంతో కోనేరు నిర్మించారు. ఈ కోనేరు లోని నీరు వ్యాధిగ్ర స్తులు సేవిస్తే వ్యాధి నయమౌతుందని, పైగా ఆయు: ఆరోగ్యా లతో ఉంటారని పూర్వ చరిత్ర ఆధారం వల్ల తెలుస్తోంది. ఆ కాలంలో శ్రీ లక్ష్మీనరసింహ విగ్ర హాలు" స్ఫటిక విగ్రహాలుగా "నేటికీ భక్తులకు దర్శనం సౌభా గ్యం కలుగుతుంది. ఈశ్వర ఆరాధ నా ఉన్నందున ప్రతి సంవత్సరం పూర్వం నుండి ఇప్పటి వరకు కార్తీక మాసం శుద్ధ నవమి నుండి పౌర్ణమి వరకు ప్రార్థన, లింగార్చన లతో పూజలు నిర్వహిస్తారు. అలాగే ప్రతి శ్రావణమాసం నాగ పంచమి నుండి బహుళ దశమి వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు శ్రీ నరసింహా స్వామి కళ్యాణం జరుగుతాయని,శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి ఉచ్చవ విగ్రహాలను బాల్కొండ కు చెందిన శ్రీ సోమక్షత్రియ వంశా నికి చెందిన బ్రాహ్మ రౌతు స్వర్సింగ్ రావు. ఆధ్వర్యంలో రిషికేశ్ నుండి తేదీ 15 -07 -2010 న తీసుక రాగ తేదీ 03 -09 -2010,శ్రీలక్ష్మి నర్సింహా స్వామి (పడాల) ఉత్సవ విగ్రహాలను శ్రీ సోమక్షత్రియ (నఖాష్) సంఘము నెత్రుత్వంలో రైల్వే జడ్జి పోలకొండ రాంచేందర్ ద్వార 03-09-2026 న వితరణ చేసారు. భక్తుల కానుకలచేత ఆలయ పున:నిర్మాణం చేస్తూ న్నామని ఆలయం కార్యవర్గం అధ్యక్షులు చల్ల గరిజె నరసయ్య, గంగాధర్ పోషన్న పెద్ద నర్సియ్య, తెలియజేసారు.



# వేగవంతంగా గోదావరి పుష్కర పనులు

## – కలెక్టర్ భవేష్ మిశ్రా

నిజామాబాద్, ఆగస్టు 29 :(విజన్ ఆంధ్ర )వచ్చే ఏడాది జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని జిల్లాలోని ఆయా పుష్కర ఘాట్ ల వద్ద భక్తుల సౌకర్యార్థం పుణ్య స్నానాలు ఆచరించేందుకు వీలుగా సదుపాయాల కల్పన పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి హైదరాబాద్ నుండి శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావులు ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించిన దృష్ట్యా, పుష్కర ఘాట్ల వద్ద విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని వారు సూచించారు. ఇప్పటికే ఆమోదం పొందిన పనులను మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి తక్షణమే ప్రారంభించాలని అన్నారు. ఈ పనుల పర్యవేక్షణ కోసం తగిన అనుభవం కలిగిన సీనియర్ అధికారిని స్పెషల్ ఆఫీసర్ గా నియమించాలని అన్నారు. భూసేకరణ అవసరమైన పక్షంలో వెంటనే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. పుష్కరాలకు మరో పది నెలల గడువు మాత్రమే మిగిలి ఉన్నందున సదుపాయాల కల్పన పనులను చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని హితవు పలికారు. వారం వారం పనుల ప్రగతిని సమీక్షిస్తూ, నివేదికలు సమర్పించాలని సూచించారు.

కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లాలోని కందకుర్తి పుష్కర క్షేత్రం వద్ద భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నామని తెలిపారు. ఎండోమెంట్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ తదితర శాఖల ఆధ్వర్యంలో పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. యంచ వద్ద కూడా కొత్తగా పుష్కర ఘాట్ ఏర్పాటు కోసం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశామని, స్థల నిర్ధారణ జరిగిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. వీటితో పాటు జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంతాలైన తుంగిని, పోచంపాడ్, తడ్ పాకల్ తదితర పుష్కర ప్రదేశాల వద్ద పుణ్య స్నానాలు ఆచరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు వీ.ఐ.పీలు, వీ.వీ.ఐ.పీలు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున వాహనాల పార్కింగ్, సరైన రోడ్డు వసతి, అత్యవసర ఎగ్జిట్ వంటి అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పుష్కర ఘాట్ల వరకు అప్రోచ్ రోడ్లు, ఘాట్ల మరమ్మతులు వంటి పనులను ప్రాధాన్యతాక్రమంలో చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎండోమెంట్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మేయర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ ఆగస్టు29:(విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ నగరంలో మేయర్ కూరగాయల ఉమారాణి తల్లి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శనివారం కసాబ్ గల్లీ లో గల స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, మనో ధైర్యాన్ని ఇచ్చారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, మఠం పవన్, పసునూరి రాము, జగదీష్ కులకర్ణి, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సాగునీటిలో బోథ్ నియోజకవర్గానికి అన్యాయం చేస్తున్న కాంగ్రెస్

## – నల్ల జగన్ మోహన్ రెడ్డి



బోథ్. ఆగస్టు 29. (విజన్ ఆంధ్ర) : సాగునీటి రంగంలో ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని బోథ్ మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు నల్ల జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. శనివారం బోథ్ మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

2025 –26 సాగునీటి రంగానికి ఆర్థిక బడ్జెట్లో 23 వేల కోట్లు 2026– 27 బడ్జెట్లో 22 వేల కోట్లు కేటాయిస్తే అందులో ప్రత్యేకంగా అదిలాబాద్ జిల్లాకు కేటాయింపులు జరగలేదని అన్నారు. నియోజక వర్గంలోని పిప్పిరి, తేజపూర్, బుగ్గారం లకి లిఫ్ట్ ఇరిగేషన్ల పేరిట 140 కోట్లు కేటాయించినప్పటికీ ఎక్కడ తట్టేడు మట్టి తీసిన పాపాన పోలేదనీ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో బోథ్ మండలంలోని నారాయణపూర్, అందూరు చెరువుల మంజూరు చేసినప్పటికి నేటి వరకు ఇప్పుడున్న ప్రభుత్వం లో బడ్జెట్ కేటాయింపులు జరగలేవనీ గత ప్రభుత్వ హయాంలో బహుళార్థక ప్రాజెక్టుగా కడెం ప్రాజెక్టుకు కుప్టి వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా 5.50 టీఎంసీలతో 3.30 టీఎంసీలు లైవ్ స్టోరేజ్ గా 2 టీఎంసీలు డెడి స్టోరేజ్ గా జీవో నంబర్ 18, 34 జారీ చేస్తూ బడ్జెట్లో 750 కోట్ల నుంచి 800 కోట్ల వరకు కేటాయించడం జరిగిందనీ అన్నారు. అప్పుడు ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు దివంగత మాజీ మంత్రి చిలుకూరి రామచంద్ర రెడ్డి, ప్రస్తుత ఆదిలాబాద్ డి సిసి అధ్యక్షులు జాదవ్ నరేష్, సామాజికవేత్త కౌట గ్రామ నివాసి రాజశేఖర్ రెడ్డి లు కుప్టి జలసాధన సమితి పేరుతో అఖిలపక్ష మీటింగ్ లో కరపత్రాలు పంచుతూ జీవో నెంబర్ 18 మరియు 34 లను సవరించి ఇక్కడ లభ్యమయ్యే 8 టీఎంసీల మిగులు జలాలతో ప్రాజెక్టు పరిధిని పెంచుతూ కుడి ఎడమ కాలువలకు లిఫ్ట్ ఏర్పాటు చేసి కొంత గ్రావిటితో నీటిని ఆరు మండలాల పరిధిలోని 70 వేల ఎకరాల సాగుభూమికి నీరు అందివ్వాలని ప్రభుత్వం ముందు ఉంచుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 8 టీఎంసీలతో ప్రాజెక్టు నిర్మాణం చేపడుతామని ప్రజలను నమ్మించారని అన్నారు. స్వయంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోథ్ మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార బహిరంగ సభలో ప్రకటించి నేటికి మూడు సంవత్సరాలు కావస్తున్న ప్రాజెక్టుపై ఎటువంటి ముందడుగు పడలేదని అన్నారు. మాటలు కోటలు దాటుతున్నాయి కానీ పనులు మాత్రం పనగడ దాటడం లేదనీ, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు.

# బోథ్‌లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



బోథ్. ఆగస్టు 28. (విజన్ ఆంధ్ర) : బోథ్ మండల కేంద్రంలోని వాగ్దేవి కళాశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి, క్రీడల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఆర్. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభను రాష్ట్ర, జాతీయ స్థాయిలో చాటుకోవాలని సూచించారు. మేనేజ్మెంట్ సభ్యులు కే. పోశెట్టి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు రాజేశ్వర్, మల్లిక, ప్రశాంత్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల ఆవరణలో క్రీడా దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

# తిరుమల కాలనీ ఏడవ వార్డ్ ఫేసులో అధ్యయన్నంగా రోడ్లు పట్టించుకోని మున్సిపల్ అధికారులు..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్ట్ 29 ( విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో తిరుమల కాలనీ ఏడవ వార్డ్ పేస్ 3 లో స్థానిక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. అని కాలనీలోని ప్రధాన రహదారులపై గత కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయి రోడ్లన్నీ బురదమయంగా మారినప్పటికీ మున్సిపల్ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రోడ్డుపై చెరువును తలపించేలా నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మరియు దోమలు విపరీతంగా పెరిగిపోయాయని దీంతో డెంగ్యూ మలేరియా వంటి ప్రమాదకరమైన అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు చిన్నపిల్లలు వృద్ధులు ఈ దుర్వాసన భరించలేక రోగాల బారిన పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమస్యను పరిష్కరించడంలో స్థానిక మున్సిపల్ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని విమర్శించారు . ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ మరియు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కాలనీలోని నిలిచిన నీటిని తొలగించి రోడ్లను శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కాలనీవాసులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించం



**- చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: పూలే--పెరియార్--అంబేద్కర్ ఆలోచన వేదిక**

బెల్లంపల్లి, ఆగస్టు 29 విజన్ ఆంధ్ర : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భారత రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పూలే--పెరియార్--అంబేద్కర్ ఆలోచన వేదిక నాయకులు డిమాండ్ చేశారు. శనివారం బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేదిక ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను కించపరిచేలా, భారత రాజ్యాంగాన్ని అవమానించేలా కొందరు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. అంబేద్కర్‌ను కల్పిత నాయకుడిగా చిత్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ ఆలోచనలకు గౌరవం లభిస్తుంటే.. దేశంలో ఆయనను కించపరిచే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. అంబేద్కర్ పేరును, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. హమారా ప్రసాద్, ఆయన వెనుక ఉన్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో వేదిక ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్, ముఖ్య సలహాదారు వేల్పుల కనకయ్య, ఉపాధ్యక్షుడు దుబాసి రవి, ప్రచార కార్యదర్శులు చంద్రమౌళి, జంజర్ల రవిరాజ్, సంయుక్త కార్యదర్శి ఉంద్రాల రవి, మాజీ కౌన్సిలర్ ఎల్తూరు శంకర్, రాసకొండ ప్రసాద్, జంగం డాక్టర్, చరణ్, కన్నూరి సమ్మయ్య, సుద్దాల నర్సయ్య, ప్రకాష్, ఉంద్రాళ్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి

## పురపాలక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో క్రికెట్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 29 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని పురపాలక సంఘ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, పురపాలక సంఘ పాలకవర్గ సభ్యులు, అధికారులు,సిబ్బంది క్రికెట్ క్రీడా పోటీలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి, కమిషనర్ మల్లిఖార్జున్ గౌడ్ హాజరయ్యారు. ఆయన క్రీడా రంగానికి చేసిన అసమాన సేవలను స్మరించుకున్నారు.

అనంతరం పురపాలక సంఘ పాలకవర్గం ఆధ్వర్యంలో క్రికెట్ ప్రారంభించారు. క్రికెట్ గేమ్ లో గెలిచిన జట్టుకు ట్రోఫీ,పాలకవర్గ సభ్యులకు మరియు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వి.అనిల్ కు షీల్డ్ లు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్స్ చెన్నవేణి అనూష, బూరుగు లత,కొండ రజిత,పిల్లి తిరుపతి,



బొలిశెట్టి రాజు,భూక్యా సంపత్, కాశవేణి సరిత,గడిపే సంపత్ ,సావుల మంజుల, పూదరి వరప్రసాద్,కేశవేణి రమేష్,బొల్లి శ్రీనివాస్,ఆకుల రజిత, వైద్యం కిరణ్ ప్రసాద్, గాదెపాక రవీందర్,వాలా ,సుప్రజ, బత్తుల స్వరూప,గోపగోని శోభన్ బాబు, కో ఆప్షన్ సభ్యులు పున్న లావణ్య, ఎండి హసన్,భూక్యా సరోజన, ఖాతా గ్లోరినా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రమణ ,మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హరి యూనివర్సిటీలో ఘనంగా జాతీయ క్రీడా వారోత్సవం

**- యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నరసిరెడ్డి మాల్గిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం.**

నందిగామ:ఆగస్టు 29(విజన్ ఆంధ్ర న్యూస్) ; నందిగామ మండల పరిధిలోని కన్హా శాంతి వనంలో గల హార్ట్ ఫుల్ నెస్ అకాడమీ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ డీమెడ్ యూనివర్సిటీలో జాతీయ క్రీడా భారత దిగ్గజ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నరసిరెడ్డి మాల్గిరెడ్డి ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు మేజర్ ధ్యాన్ చంద్‌కు నివాళులర్పించి,తమ దైనందిన జీవితంలో శారీరక దృఢత్వాన్ని కాపాడుకుంటూ, క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పలు క్రీడా కార్యక్రమాలు, క్రికెట్, వాలీబాల్,బాస్కెట్‌బాల్,బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్,చెస్ వంటి పోటీలలో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నరసిరెడ్డి మాల్గిరెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడలు విద్యార్థులకు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించడానికి, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించాయన్నారు. విద్యార్థులను చదువుతోపాటు శారీరక



కార్యకలాపాల మధ్య సమతుల్యతను పాటించాలన్నారు. క్రీడలలో క్రమం తప్పకుండా పాల్గొనడం విద్యార్థుల శారీరక దృఢత్వం,మానసిక ఆరోగ్యం,ఏకాగ్రత మరియు నాయకత్వ లక్షణాలను మెరుగుపరచడంలో సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల జీవితంలో క్రీడలు,శారీరక దృఢత్వం,జట్టు స్ఫూర్తి,క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన క్రీడా విభాగాన్ని ఆయన ప్రశంసించారు. మరియు విజేతలను సత్కరించి సర్టిఫికెట్లు, పతకాలు అందజేసి,పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ రెడ్డి,ఆదిత్య రెడ్డి లక్ష్మి,డాక్టర్ వై.ఎన్.రెడ్డి, డాక్టర్ రామలింగం రెడ్డి, డాక్టర్ ఎ.కోటేశ్వర్, పి.ఎం.రెడ్డి,శ్యామ్ కుమార్,శ్రీ ముసిని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జైలు మ్యూజియం సందర్శనతో విద్యార్థుల్లో చైతన్యం

**- చంచల్‌గూడ జైలు మ్యూజియాన్ని సందర్శించిన సెయింట్ ఆన్స్ హైస్కూల్ విద్యార్థులు**

**- చట్టం, క్రమశిక్షణ.. సామాజిక బాధ్యతపై అవగాహన**

**- తప్పులకు దూరంగా ఉండి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి: జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా**

**- ఖైదీల సంస్కరణలు, వృత్తి నైపుణ్యాలను పరిశీలించిన విద్యార్థులు**

పేట్ బషీరాబాద్, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): పుస్తకాల్లో చదివే చట్టాలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను క్షేత్రస్థాయిలో అవగాహన చేసుకునే అవకాశం విద్యార్థులకు లభించింది. పేట్ బషీరాబాద్‌లోని సెయింట్ ఆన్స్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు శనివారం చంచల్‌గూడ జైలు మ్యూజియాన్ని సందర్శించారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్షేత్ర పర్యటనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జైలు మ్యూజియం సందర్శనలో భాగంగా జైలు వ్యవస్థ, ఖైదీల జీవన విధానం, జైళ్లలో అమలు చేస్తున్న సంస్కరణలు, ఖైదీలకు అందిస్తున్న




వృత్తి విద్యా శిక్షణ వంటి అంశాలను అధికారులు విద్యార్థులకు వివరించారు. ఖైదీలలో మార్పు తీసుకురావడంతో పాటు వారికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. ఖైదీలు తమ శిక్షా కాలంలో నేర్చుకుంటున్న వివిధ వృత్తి నైపుణ్యాలు, వారు తయారు చేస్తున్న ఉత్పత్తులను విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించారు. నేరాలకు దారితీసే పరిస్థితులు, వాటి వల్ల కలిగే పరిణామాలు, చట్టాన్ని గౌరవిస్తూ జీవించడం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు విద్యార్థులకు వివరించారు.

తప్పులకు దూరంగా ఉండాలి

ఈ సందర్భంగా జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు చట్టాలు, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న తప్పు కూడా వ్యక్తి జీవితంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, జైలు మ్యూజియం సందర్శన ద్వారా విద్యార్థులు నేరాల పర్యవసానాలను అర్థం చేసుకోవచ్చన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు, తప్పుదోవలకు దూరంగా ఉంటూ నైతిక విలువలను పెంపొందించుకుని భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ పర్యటన తమలో ఎన్నో కొత్త ఆలోచనలను రేకెత్తించిందని విద్యార్థులు తెలిపారు. జీవితంలో క్రమశిక్షణతో పాటు సరైన మార్గంలో నడవాల్సిన అవసరాన్ని తెలుసుకున్నామని పేర్కొంటూ జైలు అధికారులకు, పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్, జైలర్ దేవ్‌సింగ్, పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ శాంతి, ప్రిన్సిపాల్ డాక్టర్ గాలి ఫెలిసిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో పిడి, పిఈటిల సమావేశం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 29 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో పిడి, పిఈటీల సమావేశం స్థానిక జడ్పీ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె వాసుదేవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించినట్లు ఎస్జిఎఫ్ మండల సెక్రటరీ ఆర్ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ మండల ఎస్జీఎఫ్ అధ్యక్షులు మండల విద్యాధికారి బండారి మనీలా హాజరయ్యారు. ఈ సమావేశంలో మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో వాలీబాల్ 14, మరియు 17 సంవత్సరాల బాల బాలికల విభాగంలో సెలెక్షన్స్ పిడి, పి ఈటీల అభిప్రాయం ప్రకారం నిర్వహిస్తున్నట్లు, క్రీడల నిర్వహణ కోసం కబడ్డీ కన్వీనర్ బి .శ్రీనివాస్ పిడి మోడల్ స్కూల్ హుస్నాబాద్, ఖోఖో కన్వీనర్, పీడీ కె. సత్యనారాయణ రెడ్డి వాలీ బాల్ కన్వీనర్ జి. రాజారెడ్డి, నియమించినట్లు తెలిపారు. ఈ సెలెక్షన్స్ లో ప్రతి పాఠశాల నుండి ముగ్గురు క్రీడాకారులు తమ బోనఫైడ్ డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ ల తో స్థానిక మినీ స్టేడియం హుస్నాబాద్ లో హాజరు కావాలని తెలియజేశారు. బాలుర 14మరియు 17 సంవత్సరాల విభాగంలో కబడ్డీ, ఖో ఖో మరియు వాలీ బాల్




సెలెక్షన్స్ నిర్వహిస్తున్నట్లు పిడి ఆర్. శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిలు కె సత్యనారాయణ రెడ్డి, బి శ్రీనివాస్, కళావతి, శౌరిల్, శారద, సంపత్ కుమార్, వంశీ, పిడి అఖిల్, వెంకటేష్, రాజశేఖర్ లు హాజరయ్యారు. జడ్పీ బాలుర పాఠశాలలో జాతీయ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. తను దేశానికి చేసిన క్రీడా సేవలను స్మరించుకున్నారు.



## ఆర్మూర్ ఆల్ టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నియమకం..

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్ట్ 29 (విజన్ ఆంధ్ర) : 2026-2027 సంవత్సరానికి గాను ఆర్మూర్ ఆల్ టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా నియమకమైనటువంటి బిజెపి ఆర్మూర్ పట్టణ కార్యదర్శి స్వాభిమాన్ కు ఆత్మీయ మిత్ర మండలి సభ్యులు అయినా రెడ్డబోయిన దక్షిణామూర్తి ఈరోజు స్వాభిమాన్ గారికి ఆత్మీయ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జేమ్స్ అనిల్ కుమార్. త్యాగ ఉదయ్. విజయ నంద్. దొండి ప్రకాష్. పులి యుగంధర్. కలికోట ప్రశాంత్. ఉదయ్ గౌడ్. వంశీ పాల్గొన్నారు.

## చర్మ సంరక్షణలో ఆధునిక సేవలు అందించాలి

**- 'ది స్కిన్ అటెలియర్' ప్రారంభోత్సవంలో కూన శ్రీశైలం గౌడ్**

**- నిర్వాహకులకు మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు**



నిజాంపేట్, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): ప్రజలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన చర్మ సంరక్షణ సేవలు అందించాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. నిజాంపేట్ ఎక్స్‌రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'ది స్కిన్ అటెలియర్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ కుమార్తె ఏర్పాటు చేసిన ఈ సంస్థను ప్రారంభించిన అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ మరింత అభివృద్ధి చెంది ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నంగునూర్‌లో పూజల హరికృష్ణ జన్మదిన వేడుకలు

**- సాదుల పవన్ కుమార్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్**

**- కేక్ కట్ చేసి సంబరాలు.. స్వీట్లు పంపిణీ.. బాణాసంచా కాల్చిన కాంగ్రెస్ శ్రేణులు**

నంగునూర్, ఆగస్టు 29 విజన్ ఆంధ్ర : సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ జన్మదిన వేడుకలు నంగునూర్ మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. నంగునూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, బాణాసంచా కాల్చారు. పూజల హరికృష్ణకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పూజల హరికృష్ణ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రజల కోసం భవిష్యత్తులో మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులతో రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని



కోరారు. పూజల హరికృష్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాపోల్ రాజబహదూర్ రెడ్డి, ఎండీ ఇమ్రాన్, కర్ణకంటి రవీంద్రచారి, సర్పంచులు రాధాకృష్ణ, మైపాల్ రెడ్డి, రంగు అశోక్, రంగారెడ్డి, రాజేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, జీవన్ నాయక్, ప్రభాకర్, సామ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కాటన్ కనకయ్య, చిన్న అజ్మత్, వెంకటేష్, రమేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వరిలో కాండం తొలిచే పురుగు నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీధర్ రెడ్డి**

**- కోహెడ విజన్ ఆంధ్ర ఆగస్టు 29:** వరి పంటలో కాండం తొలిచే పురుగు (స్టెమ్ బోరర్) ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని కోహెడ వ్యవసాయ విస్తరణ అధికారి బేతి శ్రీధర్ రెడ్డి సూచించారు. శుక్రవారం కోహెడ మండలంలోని వరి పంట పొలాలను ఆయన సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. ప్రస్తుతం వరి పంట పిలక దశలో ఉందని, ఈ దశలో కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పురుగు ఆశించినప్పుడు వరి మొక్క మధ్య కాడలోకి ప్రవేశించి పంటకు నష్టం కలిగిస్తుందని వివరించారు. పిలక దశలో పురుగు ఆశించినట్లయితే మధ్య కాడ ఎండిపోయి 'డెడ్ హార్ట్'లక్షణం కనిపిస్తుందని చెప్పారు. మొక్కను లాగితే సులభంగా బయటకు రావడం, కాండంలో పురుగు లేదా దాని విసర్జన పదార్థాలు కనిపించడం వంటి లక్షణాలను రైతులు గుర్తించాలని



సూచించారు. రైతులు తీసుకోవాల్సిన చర్యలు పొలాన్ని తరచుగా పరిశీలిస్తూ కాండం తొలిచే పురుగు లక్షణాలను ముందుగానే గుర్తించాలి. పురుగు ఉధృతిని పర్యవేక్షించేందుకు ఎకరానికి మూడు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి. పురుగు మందులను అవసరానికి మించి లేదా విచక్షణారహితంగా పిచికారీ చేయకుండా, సూచించిన మోతాదులో మాత్రమే వినియోగించాలి. పొలంలో అధికంగా నత్రజని ఎరువులు ఉపయోగించకుండా సమతుల్య ఎరువుల యాజమాన్యాన్ని పాటించాలి. నాట్లు వేసిన 15- 20 రోజుల మధ్య కార్బొఫ్యూరాన్ 3జి లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు ఎకరానికి 8 కిలోలు, లేదా క్లోరంత్రానిలిప్రోల్ 4జి గుళికలు ఎకరానికి 4 కిలోల చొప్పున వినియోగించుకోవాలని సూచించారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు/ ఎకరం, క్లోరంత్రానిలిప్రోల్ 60 మి.లీ./ఎకరం లేదా ఐసొసైక్లోసెరమ్ 120 మి.లీ./ఎకరం చొప్పున పిచికారీ చేసుకోవడం ద్వారా పురుగు ఉధృతిని కొంతవరకు నియంత్రించవచ్చని శ్రీధర్ రెడ్డి తెలిపారు. రైతులు పంటను నిరంతరం పరిశీలిస్తూ పురుగు లక్షణాలు కనిపించిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకుని తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వట్టిపల్లి రవీందర్ రెడ్డి, చల్ల జైపాల్ రెడ్డి, తాడిచెట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత..

కుకునూరుపల్లి, ఆగష్టు 27,విజన్ ఆంధ్ర : సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రానికి చిన్నరాజుగారి రాజయ్యకు 16,500రూపాయల చెక్కును వారు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొంతి సత్యం, మాజీ ఎంపీటీసీ భూములు గౌడ్, వార్డు సభ్యులు నరేష్, బిఆర్ఎస్ నాయకులు మధు, నవీన్, రాజనర్సు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పులిగిల్ల పాఠశాలలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



హనుమకొండ : పులిగిల్ల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ సోదర విద్యార్థులకు రాఖీలు కట్టి, సోదర - సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, అనుబంధాన్ని చాటి చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి (ప్రధానోపాధ్యాయులు), కటుకోజ్వల సతీష్, ఉమా మేడం, పద్మ మేడం, కవిత మేడం, ప్రదీప్ సర్, రాజేష్ సర్, రమేష్ సర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు రాఖీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, నమ్మకం, పరస్పర గౌరవం మరియు రక్షణ అనే గొప్ప భావాలను రాఖీ పండుగ తెలియజేస్తుందని తెలిపారు. మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని రాఖీలు కట్టుకోవడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

## ఒంటేరు వారి వివాహ వేడుకలో చల్లా ధర్మారెడ్డి..

హనుమకొండ జిల్లా పరకాల విజన్ ఆంధ్ర ఆగష్టు 27 : పరకాల పట్టణ వాస్తవ్యులు,బిఆర్ఎస్ నాయకులు ఒంటేరు వనజాక్షి - సాంబయ్య దంపతుల కుమారుడు క్రాంతికుమార్ - సోనీల వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి



# మీ ఓటు హక్కు... మీ బాధ్యత !

### -పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి



హనుమకొండ జిల్లా పరకాల ఆగస్టు 27 : ఆగస్టు 27న ఈరోజు పరకాల పట్టణంలోని అన్ని బూత్ లలో వార్డు సభలలో కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో 27.08.2026న వార్డు సభలు నిర్వహణలో కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

సభలో ఏం జరుగుతుంది?

ముసాయిదా ఓటర్ల జాబితాలోని అన్ని ఓటర్ల పేర్లను చదివి వినిపించడం జరిగింది. జాబితాలో పేరు లేని అర్హులైన పౌరుల వివరాలను పరిశీలిస్తూ

01.10.2026 నాటికి 18 ఏళ్లు నిండే వారు

ఫీశీఐ-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే ఫీశీఐ-8 ద్వారా సవరణకు దరఖాస్తు చేసుకోవాలి అర్హత లేని వ్యక్తుల పేర్లపై ఫీశీఐ-7 ద్వారా అభ్యంతరం తెలియజేయవచ్చు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, ధృవీకరణ ప్రక్రియపై అవగాహన కల్పిస్తారని, ఎక్కడైతే, గ్రామీణ ప్రాంతాల్లోసంబంధిత గ్రామ పంచాయతీ భవనంలో పట్టణ ప్రాంతాల్లోని మున్సిపాలిటీ వార్డులలో

సంబంధిత పోలింగ్ కేంద్రంలోమీ పేరు ఓటర్ల జాబితాలో ఉందో తెలుసుకోండి.తప్పులు ఉంటే సరిదిద్దుకోండి..అర్హత ఉంటే ఓటరుగా నమోదు చేసుకోండి27 ఆగస్టు 2026

గ్రామ సభ / వార్డు సభమీ ఓటు-మీ హక్కుమీభాగస్వామ్యం.. ప్రజాస్వామ్యానికి బలం ఎంతో మేలు చేకూరుతుందని సూచించారు.

ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్స్, మరియు ఆర్ ఐ దామోదర్, జిపిఓ, షాకీర్, బి ఏల్ ఎ లు బొమ్మకంటి చంద్రమౌళి, బొచ్చు మహేందర్, ఒంటేరు సుధాకర్, సుధామల్ల కిషోర్, గోట్టే రమేష్, దేవు రమేష్, ఎండి హాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్, కటయ్య, రాజు, బిఎల్వోలు కోడెపాక పూర్ణిమ, కవిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమిపూజ



నంగునూరు మండలం ఆగస్టు 27 విజన్ ఆంధ్ర: నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలో మహిళల సంఘటిత అభివృద్ధికి దోహదపడే మహిళా సమైక్య భవన నిర్మాణానికి గురువారం ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు చొరవతో చేపట్టిన ఈ నిర్మాణ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇంగే నరేష్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళలు ఆర్థికంగా,సామాజికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో మహిళా సమైక్య భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మహిళా సంఘాల కార్యకలాపాలు, స్వయం సహాయక బృందాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలను ఇకపై ఈ భవనం ద్వారా మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబనతో పాటు సంఘటిత శక్తిని మరింత పెంపొందించేందుకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తిప్పని శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ మంగళారపు తిరుపతి వార్డు సభ్యులు ఎర్రబాబు, నోముల రవీందర్ పంచాయతీరాజ్ ఏఈ సతీష్ ఏపీఓ రాజబాబు టీఏ శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి అనిల్ వీఓ అధ్యక్షురాలు, వీఓఏలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పీ ఆర్సీ ని వెంటనే అమలు చేయాలంటూ ఉద్యోగుల మహా ధర్నా

భూపాలపల్లి జిల్లా ఆగస్టు 27 (విజన్ ఆంధ్ర ) పీఆర్సీ వెంటనే అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ కార్యాలయంల ఎదుట ఉద్యోగులు ధర్నా చేపట్టడం జరిగింది. ఈ ధర్నాలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, ఎంప్లాయిస్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ లు ప్రభుత్వ టీచర్లు వివిధ సంఘాలకు చెందిన వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించి పెండింగ్‌లో ఉన్న రూ.10 వేల కోట్ల బిల్లులను వెంటనే చెల్లించాలని ఉద్యోగుల డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఉద్యోగులు.సెప్టెంబర్ లో హైదరాబాద్ లో జరిగే జె ఎ సీ తలపెట్టిన మహా ధర్నా కు ఈ జిల్లా నుండి అత్యధికముగా తరలి వెళ్లాలని పిలుపు నిచ్చారు.

# ఓటర్ల జాబితాపై అవగాహన..



బెల్లంపల్లి ఆగస్ట్ 27 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని 15వ వార్డులో గురువారం కౌన్సిలర్ చింతల వసంత ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణపై వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలని సూచించారు. పేర్లు గల్లంతైన వారు, వివరాల్లో తప్పులు ఉన్నవారు, మ్యాపింగ్ కాని ఓటర్లు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే బీఎల్‌ఓలను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ అశోక్, రాజేందర్, బీఎల్‌ఓలు ముత్యాలు, పద్మ పాల్గొన్నారు.

- ప్రేమానురాగాలకు ప్రతీక.రాఖీ పండుగ

అనంతరం టేకులబస్తీ-1 అంగన్‌వాడీ కేంద్రంలో కౌన్సిలర్ చింతల వసంత ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు పద్మ, ముత్యాలు, ఆయా కమల ఆధ్వర్యంలో చిన్నారులు కౌన్సిలర్ వసంతకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ చిన్నారులు, తల్లులు, బస్తీవాసులు పాల్గొన్నారు.

## ఆర్ ఐ డి పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



కొల్లాపూర్ ఆగస్టు 29 : (విజన్ ఆంధ్ర) : కొల్లాపూర్ ఆర్ ఐ డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా నిర్వహించుకున్నారు. భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకున్న ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. ఇమ్మానుయేల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మండల ఎంఈఓ అయినటువంటి ఇమాన్యుయల్ మాట్లాడుతూ, క్రీడల ప్రాధాన్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వాన్ని విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు కొండారెడ్డి, వెంకటకృష్ణ, చంద్రుడు, కుసుమ లత, జబీర్, పిఈటి మమత సంఘటితంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహం తో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో క్రీడల పట్ల మరింత ఆసక్తి ప్రోత్సాహాన్ని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుంనూర్( డి)గ్రామ ప్రజలకు మంచినీటి కష్టాలు తీర్చిన స్థానిక సర్పంచ్ శేష్ నారాయణ



లింగాపూర్ ఆగస్టు 29(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండల కేంద్రంలోని గుంనూర్( డీ)గ్రామ పంచాయతీ ప్రజలు నీటి కష్టాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకోవడంతో స్థానిక ప్రజలు తమ కష్టాలను స్థానిక సర్పంచ్ శేష్ నారాయణ కు విన్నవించంగా. వెంటనే వాళ్ల కష్టాలను స్పందించి గ్రామంలో నూతన బోర్వెల్ ను కొట్టించి గ్రామ ప్రజల నీటి కష్టాలను తీర్చడం తో గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాదవ్ రమేష్

లింగాపూర్ ఆగస్టు 29(విజన్ ఆంధ్ర )లింగాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాదవ్ రమేష్ మండలంలోని జాముల్ ధర గ్రామంలో పర్యటించిపూర్తి అయినా ఇందిరమ్మ ఇండ్లనుపూర్తి కాని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దానితోపాటు ఇందిరమ్మ ఇల్లు రాని లబ్ధిదారులు ఎలాంటి నిరాశ చెందకూడదని అర్హులందరికీ వచ్చే విధంగా తోడ్పడతానని పేర్కొన్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

**-కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి**

**-ప్రగతినగర్‌లో నేడు సీపీఎం ఆధ్వర్యంలో విద్యా సదస్సు**

ప్రగతినగర్, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత పటిష్టపరచడంతో పాటు కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం విద్యా సదస్సు నిర్వహించనున్నారు. ప్రగతినగర్‌లోని పుచ్చలపల్లి లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10.30 గంటలకు ఈ సదస్సు ప్రారంభం కానుంది. విద్యారంగంలో నెలకొన్న సమస్యలు, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం, విద్యార్థులు--తల్లిదండ్రులపై కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల భారం తదితర అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చించనున్నారు. నాణ్యమైన విద్య ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉండేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించనున్నారు. సదస్సుకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి పూర్వ ఛైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి, ఉస్మానియా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఆమంచి నాగేశ్వర్, సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కా. జాన్ వెస్లీ ముఖ్య అతిథులు, ఉపన్యాసకులుగా హాజరై ప్రసంగించనున్నారు. సీపీఎం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి కా. పి. సత్యం అధ్యక్షతన సదస్సు కొనసాగనుంది. విద్యారంగానికి సంబంధించిన సమస్యలపై ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలను పంచుకునేలా సదస్సును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ విద్యా సదస్సుకు మీడియా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం బాచుపల్లి మండల కమిటీ తరపున జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్ విజ్ఞప్తి చేశారు.

# డెంగ్యూ పాజిటివ్.. తీరా నెగిటివ్ !

వీపనగండ్ల, ఆగస్టు 29 విజన్ ఆంధ్ర : వీపనగండ్ల మండలంలోని గోపాల్‌దిన్నె గ్రామానికి చెందిన ఎం. కుర్మయ్య (52)కు ప్రాథమిక పరీక్షల్లో డెంగ్యూ పాజిటివ్‌గా తేలడంతో వైద్య, గ్రామపంచాయతీ అధికారులు అప్రమత్తమయ్యారు. అయితే శనివారం నిర్వహించిన ఎలీసా పరీక్షల్లో ఆయనకు డెంగ్యూ లేదని జిల్లా అధికారులు మధ్యాహ్నం 3 గంటలకు వెల్లడించారు.ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, గ్రామ సర్పంచ్ దొడ్డ కవిత, పంచాయతీ కార్యదర్శి కరుణాకర్, మండల స్థాయి ఏఎల్ఓ బృందం కుర్మయ్య నివాసాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలకు డెంగ్యూ నివారణ, పరిసరాల పరిశుభ్రత, దోమల నియంత్రణపై అవగాహన కల్పించారు.అనంతరం ఇంటింటా జ్వర సర్వే నిర్వహించి అనుమానితుల నుంచి 20 రక్త నమూనాలను సేకరించారు. కుర్మయ్య ఇంటితో పాటు పరిసర ప్రాంతంలోని ఇళ్లలో దోమల నివారణకు ఇండోర్ రెసిడ్యువల్ పైరెథ్రమ్ స్ప్రేయింగ్ నిర్వహించారు. సేకరించిన రక్త నమూనాలను ఎలీసా పరీక్షల కోసం టీ-హబ్‌కు పంపించారు.ప్రజలు ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టాలని, జ్వరం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని వైద్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యురాలు డాక్టర్ శ్వేత, జహంగీర్, సునందన



వీపనగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం: (PHC), గోపాల్ దీన్నే గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో

హెచ్‌ఏలు, ఎల్‌టీ రవీందర్, రవికుమార్, బ్రీడింగ్ చెక్కర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హియరింగ్ నోటీసుల పంపిణీని వేగవంతం చేయాలి

## కలెక్టర్ భవేష్ మిశ్రా

నిజామాబాద్ ఆగస్టు 29 :(విజన్ ఆంధ్ర ) ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా హియరింగ్ నోటీసుల పంపిణీని వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై శనివారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసుల పంపిణీ, హియరింగ్ అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకుని ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. తప్పిదాలకు ఆస్కారం లేకుండా, పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించేందుకు ఈ.ఆర్.ఓలు, సహాయ ఈ.ఆర్.ఓలు బూత్ లెవెల్ అధికారులకు దిశా నిర్దేశం చేయాలన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ముందుకెళుతున్నామని తెలిపారు. జిల్లాలో హియరింగ్ కోసం 4,32,401 నోటీసులు సిద్ధం చేశామని, 56,678 మందికి ఇప్పటికే నోటీసులు అందజేశామని అన్నారు. ఈ.ఆర్.ఓలు, సహాయ ఈ.ఆర్.ఓలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని, హియరింగ్ ప్రక్రియను నిర్ణీత గడువు లోపు పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

వీ.సీ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులకు సూచనలు చేశారు. నోటీసుల పంపిణీని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజూ గరిష్ఠ సంఖ్యలో నోటీసులను సంబంధిత ఓటర్లకు అందించి, తప్పనిసరిగా అక్నాలెడ్జ్‌మెంట్ పొందాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల వారీగా, మండలాల వారీగా ప్రతిరోజూ పురోగతిని పర్యవేక్షించాలని, పెండింగ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మిగిలిన నోటీసుల పంపిణీని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# బైకులు డీ ఇద్దరికీ తీవ్ర గాయాలు

## పరామర్శించిన సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి నాయక్

వనపర్తి జిల్లా రేవల్లి మండల ఆగస్టు 29 ( విజన్ ఆంధ్ర ): స్థానికుల వివరాల ప్రకారం మూడవత్ రెడ్యా నాయక్ తండా నుంచి తలుపునూర్ కు బైక్ పై వెళ్తున్నారు అదే గ్రామానికి చెందిన కాట్రావత్ రాహుల్ రోహిత్ మరోవైపు తలుపునూరు నుంచి తండాకు వస్తున్నారు ఈ క్రమంలో మార్గ మధ్యలో రెండు బైకులు ఒకదాని ఒకటి ఢీకొన్నాయి. ప్రమాదంలో మూడవత్ రెడ్యా నాయక్ తో పాటు కాట్రావత్ రాహుల్ కు తీవ్ర గాయాలయ్యాయి రోహిత్ కు స్వల్ప గాయాలు అయ్యాయి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మూడవత్ రెడ్యా నాయక్ , కాట్రావత్ రాహులు పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు . ప్రస్తుత ఇద్దరు నిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. మరో వ్యక్తికి స్వల్ప గాయాలు కావడంతో వనపర్తి జనరల్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి నాయక్ మరియు తాండ సర్పంచ్ శీను నాయక్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బాలు నాయక్ వెళ్లి ఆస్పత్రికి వెళ్లి మూడవత్ రెడ్డి నాయకులు పరామర్శించారు.

# నేడు రాష్ట్ర స్థాయి గణిత విజ్ఞాన సంస్కృతి మేళా

ముథోల్, ఆగస్టు 29:విజన్ ఆంధ్ర :శిశుమందిర్ పాఠశాల విద్యార్థుల్లో గణిత, విజ్ఞాన శాస్త్రాలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర స్థాయి గణిత విజ్ఞాన సంస్కృతి మేళా నిర్మల్ జిల్లా ముథోల్‌లో నిర్వహించనున్నట్లు ఆదిలాబాద్ విభాగ్ కార్యదర్శి సరికొండ దామోదర్, విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ కళిమహంతి వేణుమాధవ్ తెలిపారు. ఆగస్టు 30, 31 మరియు సెప్టెంబర్ 1 తేదీలలో మూడు రోజుల పాటు జరిగే ఈ మేళాకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన శిశుమందిర్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుకానున్నారు. విద్యార్థులు గణిత, విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన వివిధ నమూనాలు, ప్రదర్శనలు ఏర్పాటు చేసి తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఆగస్టు 30న మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్, నిర్మల్ జిల్లా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమం ప్రారంభం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు, సభాధ్యక్షులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించనున్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 1న ఉదయం 8:30 గంటల నుంచి 10 గంటల వరకు వ్యవసాయ పరిశోధనా కేంద్రం, ముథోల్‌కు చెందిన ప్లాంట్ బ్రీడింగ్ శాస్త్రవేత్త, అధిపతి డా. ఆహిలా దినేష్ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ రాష్ట్ర స్థాయి మేళాను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సందర్శించి విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# యోగాలో సత్తా చాటిన రబింద్ర విద్యార్థులు

ముథోల్, ఆగస్టు 29:విజన్ ఆంధ్ర : ముథోల్‌లోని రబింద్ర ఉన్నత పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు భైంసాలోని సంస్కార్ పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు. అండర్--14 నుంచి 16 విభాగంలో మధుప్రియ, అండర్--12 నుంచి 14 విభాగంలో విష్ణుష్ బంగారు పతకాలు సాధించగా, అండర్--10 నుంచి 12 విభాగంలో లోక్షిత రజత పతకం సాధించింది. ఫమన్, అమానియా అక్తర్ నాలుగో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ మాట్లాడుతూ యోగా ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను అందిస్తుందని, తమ విద్యార్థులు పతకాలు సాధించడం గర్వంగా ఉందన్నారు. త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. యోగా గురువు ఉప్పు రవీందర్‌ను పాఠశాల యాజమాన్యం సన్మానించి, విద్యార్థులకు



యోగా మెలకువలు నేర్పించి పతకాలు సాధించేలా ప్రోత్సహించినందుకు ప్రత్యేకంగా అభినందించింది. పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావడమే మా అందరి కోరిక

## డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్

అలంపూర్ : విజన్ ఆంధ్ర పత్రిక ఆగస్టు 29 : జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా రాహుల్ గాంధీని భారత ప్రధానమంత్రిగా చూడాలనే ఆకాంక్షతో ఒంగోలుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు, న్యాయవాది కాటూరి వెంకటేశ్వర్లు చేపట్టిన 'రాగ ఫర్ రైస్ ఆఫ్ ఇండియా' పాదయాత్రకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ సంఘీభావం తెలిపారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి నుంచి బీచుపల్లి హనుమాన్ ఆలయం వరకు డాక్టర్ సంపత్ కుమార్ సుమారు 5 కిలోమీటర్లు కాటూరి వెంకటేశ్వర్లుతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావల్లి ఆచారి కూడా పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ మాట్లాడుతూ:

"రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే మా అందరి కోరిక. భారతదేశ పరిస్థితులు మారాలంటే, ప్రజల జీవితాల్లో మార్పు రావాలంటే రాహుల్ గాంధీ నాయకత్వం అవసరం" అని అన్నారు. దేశం తిరిగి ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలంటే రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని, ఆయనను ప్రధానమంత్రిగా చేయాలనే దృఢ సంకల్పంతో కాటూరి వెంకటేశ్వర్లు ఈ పాదయాత్ర చేపట్టారని తెలిపారు.

కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కొనసాగుతున్న ఈ పాదయాత్ర యువత, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల ఆకాంక్షలకు ప్రతీకగా విజయవంతంగా కొనసాగాలని డాక్టర్ సంపత్ కుమార్ ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం దాటే వరకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, మాస్టర్ షేక్షావల్లి ఆచారి, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, అధికార ప్రతినిధులు, పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

## అన్ని శాఖల సమన్వయంతో ప్రశాంతంగా, సురక్షితంగా ఉత్సవాల నిర్వహణకు చర్యలు

దుండిగల్, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): రానున్న వినాయక చవితి పండుగ, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు దుండిగల్ సర్కిల్-59 కార్యాలయంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో పండుగ రోజుల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమగ్రంగా చర్చించారు. నిమజ్జన ఘాట్ల వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటు, రహదారుల మరమ్మతులు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, నిరంతర విద్యుత్, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించారు. అదేవిధంగా అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచడం, అగ్నిమాపక సిబ్బంది సంసిద్ధత, విపత్తు నిర్వహణ బృందాలను అప్రమత్తంగా ఉంచడం వంటి అంశాలపైనా చర్చించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా భక్తులు, నిర్వాహకులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ అధికారులకు సూచించారు. నిమజ్జన మార్గాల్లో అవసరమైన మౌలిక వసతులను ముందుగానే పరిశీలించి లోటుపాట్లను సరిచేయాలని, అత్యవసర పరిస్థితులను సమర్థంగా



ఎదుర్కొనేలా సిబ్బంది, పరికరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతోనే ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి అని సమావేశంలో నిర్ణయించారు. పండుగకు ముందు చేపట్టాల్సిన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేసి, నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్‌డబ్ల్యూఎం ఏఈ అశోక్ కుమార్, ఏఎంసీ లక్ష్మయ్య, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ శ్రీనివాస్, నీటిపారుదల శాఖ ఏఈ రవి, దుండిగల్ పీహెచ్‌సీ ఆసుపత్రి ఇన్‌ఛార్జి సిరాజ్, దుండిగల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. వీరితో పాటు ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, లేక్స్, ఎంటమాలజీ, ట్రాఫిక్, పోలీస్, ఫైర్ సర్వీసెస్, వైద్య ఆరోగ్య శాఖ, జలమండలి, విద్యుత్ శాఖ, రవాణా, టీజీఎస్ఆర్టీసీ, విపత్తు నిర్వహణ, లా అండ్ ఆర్డర్, యుబీడీ, ఆర్అండ్‌బీ, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం:

- ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- ఎంపీ ల్యాడ్స్ నిధులతో అభివృద్ధికి బాటలు
- రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డుకు శిలాఫలకం ఆవిష్కరణ

చేవెళ్ల, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవరి సమతావెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ అత్తెల్లి మనీషాఅనంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో కలిసి ఎంపీ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రహదారుల అభివృద్ధితో ప్రజల రాకపోకలకు సౌకర్యం కలగడంతో పాటు వార్డుల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అందుబాటులో ఉన్న ఎంపీ ల్యాడ్స్ నిధులను అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. 12వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు తొలగనున్నాయని, రాకపోకలు సులభతరం కానున్నాయని నాయకులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ... ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టడం వల్ల స్థానికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు బండారు శైలజాఆగిరెడ్డి, పెద్దోళ్ల దయాకర్, కరికె మీనాక్షిసత్యనారాయణ, మంగలి కల్యాణి, మద్దెల శ్రీనివాస్, దావల్గారి గోపాల్ రెడ్డి, నాయకులు శ్రీశైలం, ప్రభాకర్ రెడ్డి కంజర్ల ప్రకాష్, ఆంజనేయులు గౌడ్, సామ మాణిక్య రెడ్డి, కుంచం శ్రీనివాస్, పులుమామిడి అశోక్, గోటూరి జైశంకర్‌గౌడ్, దేవుని శరవలింగం, మున్నూరి శ్రీకాంత్, చేగూరి ప్రవీణ్ రెడ్డి చీర శ్రీనివాస్ యాదవ్, ఇంద్రసేనారెడ్డి, పీసరి శ్రీకాంత్ రెడ్డి జయసింహారెడ్డి, అత్తిలి మధుసూదన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలింత మృతి... వైద్యులు, నర్సులపై కేసు నమోదు

- ఎనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత ఆడబిడ్డ జననం..
- అంతలోనే విషాదం తీవ్ర రక్తస్రావంతో సూర్యాపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నాగమణి మృతి
- మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు

పెన్ పహాడ్, ఆగస్టు 29 ( విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవమైన అనంతరం ఓ బాలింత మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెన్ పహాడ్ మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామానికి చెందిన వలపట్ల జానకమ్మ, వీరయ్యల కుమార్తె మీసాల నాగమణి (25) కి గత ఎనిమిదేళ్ల క్రితం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన మీసాల నాగరాజుతో వివాహం జరిగింది. వివాహమైన ఎనిమిది సంవత్సరాల తర్వాత ఆమెకు సంతానం కలిగింది. గురువారం రాత్రి ప్రసవ నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు నాగమణిని పెన్ పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్చారు. శుక్రవారం ఉదయం నొప్పులు అధికం కావడంతో నర్సింగ్ అధికారులు ఈ. స్వర్ణలత, ఎం. వినోద్ ఝాన్సీల ఆధ్వర్యంలో ప్రసవం జరిగింది. నాగమణి ఆరోగ్యకరమైన ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం జరిగిన కొంత సమయం తర్వాత నాగమణికి తీవ్ర రక్తస్రావం కావడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆమెను తక్షణమే సూర్యాపేట జనరల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఐసీయూలో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం 5.30 గంటల సమయంలో నాగమణి మృతి చెందింది. విధుల్లో నిర్లక్ష్యం వహించడం వల్లే తమ కుమార్తె మృతి చెందిందంటూ మృతురాలి తల్లి వలపట్ల జానకమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నర్సింగ్ అధికారులు ఈ. స్వర్ణలత, ఎం. వినోద్ ఝాన్సీ మరియు డాక్టర్ రాజేష్‌లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పెన్ పహాడ్ ఎస్ ఐ బాలు నాయక్ తెలిపారు.

# మానవత్వం చాటుకున్న డా. విజితా రెడ్డి - బాధిత కుటుంబాలకు అండగా!

## వెల్దండలో వరుస పరామర్శలు - కన్నీరు పెట్టించిన విషాదాలు

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలంలో విషాదం నెలకొంది. మూడు వేర్వేరు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారిణి, కల్వకుర్తి మాజీ బిఆర్ఎస్ ఇంచార్జ్ డా. విజితా రెడ్డి వెంటనే స్పందించి వెల్దండ మండలంలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు.

పెద్దాపూర్ లో తల్లి మృతి – కొండల్ కుటుంబానికి రూ.5000 సాయం:

పెద్దాపూర్ గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండల్ తల్లి నరసమ్మ బాయ్ అనారోగ్యంతో మృతి చెందారు. డా. విజితా రెడ్డి వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తక్షణ సాయంగా రూ.5000 ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు.

చెరుకూరులో దశరథ్ రెడ్డి హఠాన్మరణం:

చెరుకూరు గ్రామానికి చెందిన గోలి దశరథ్ రెడ్డి అకస్మాత్తుగా మృతి చెందారు. వారి నివాసానికి వెళ్లిన విజితా రెడ్డి గారు కుటుంబ సభ్యులను పరామర్శించి, "అధైర్యపడవద్దు, మీకు అండగా నేనున్నా" అని భరోసా ఇచ్చారు.



వెల్దండలో రోడ్డు ప్రమాద బాధితుడు:

వెల్దండ మండల కేంద్రానికి చెందిన పుట్ట శ్రీశైలం శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. వారి కుటుంబాన్ని కూడా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఆనంద్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మండల యూత్ వింగ్ అధ్యక్షుడు యాదగిరి, మార్కెట్ మాజీ డైరెక్టర్ వీరారెడ్డి, గ్రామ దీ=ా అధ్యక్షులు అలీల్, రఘు గౌడ్, అన్వర్ పాషా, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 22/ఏ చిక్కుల నుంచి కాలనీవాసులకు విముక్తి

- సర్వే నంబర్ల తొలగింపుతో ఊరట
- హన్మంత్‌రెడ్డికి కాలనీ వాసుల కృతజ్ఞతలు

నిజాంపేట్, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): 22/ఏ నిషేధిత ఆస్తుల జాబితాలో భూములు ఉండటంతో కొంతకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిజాంపేట్‌లోని పలు కాలనీల వాసులకు ఊరట లభించింది. గ్రామ పరిధిలోని పలు సర్వే నంబర్ల భూములను 22/ఏ జాబితా నుంచి మినహాయించేలా చర్యలు తీసుకోవడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

నిజాంపేట్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 233/4, 233/10, 233/11, 233/12తో పాటు వాటి పరిధిలోని ఇతర భూములు 22/ఏ నిషేధిత జాబితాలో ఉండటంతో భూముల రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాలు తదితర వ్యవహారాల్లో సమస్యలు ఎదురవుతున్నాయని



కాలనీవాసులు తెలిపారు. వెంకట్రాయనగర్, జీఎల్ఎన్/జీఎల్ఎస్, సాయి కాలనీ, బాలాజీ కాలనీ వాసులు ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

అధికారుల దృష్టికి సమస్య

కాలనీవాసుల సమస్యను గుర్తించిన హన్మంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి 22/ఏ జాబితా నుంచి ఆయా సర్వే నంబర్ల భూములను మినహాయించేలా చర్యలు తీసుకోవడానికి కృషి చేసినట్లు తెలిపారు. తాజాగా చోటుచేసుకున్న పరిణామంతో తమ భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఏర్పడిందని కాలనీవాసులు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. కాలనీవాసులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, నివాసితులు హన్మంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మురళి, డీసీసీ జనరల్ సెక్రటరీ మౌళేశ్వర్‌రావు, సర్కిల్ అధ్యక్షురాలు ఇందిరా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యప్రసాద్, శ్రీదేవి, పలు కాలనీ అసోసియేషన్ల నాయకులు, ప్రతినిధులు, నివాసితులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు పకడ్బందీగా రూపొందించాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ : గ్రామాల స్థానిక అవసరాలను గుర్తించి, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ సమగ్ర అభివృద్ధికి పకడ్బందీగా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలు (ఎ-బ్రా) రూపొందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.

శనివారం మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎ-బ్రాపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలు, మండల స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, టెక్నికల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, పరిపాలన, ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన శిక్షణలో ఇచ్చిన సూచనలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య రంగాలతో పాటు తాగునీరు, పారిశుధ్యం, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు తదితర అంశాలకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాల వారీగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మండల స్థాయిలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అవసరాలను గుర్తించాలని, ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రణాళికల అమలులో నాణ్యత, పారదర్శకత, సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి మండలంలో గ్రామ పంచాయతీల వారీగా ప్లానింగ్ షెడ్యూల్ సిద్ధం చేసి, మండల స్థాయి ప్లానింగ్ బృందాల ఏర్పాటు వివరాలను సమర్పించాలని ఎంపీడీవోలను ఆదేశించారు.

ప్రతి చుక్క నీటిని ఒడిసిపట్టాలి:

ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఫార్మ్ పాండ్స్, ట్రెంచ్‌లు, సోక్‌పిట్స్, గ్రే వాటర్ మేనేజ్‌మెంట్, వాటర్ హార్వెస్టింగ్ వంటి పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. జిల్లాలో కురిసే ప్రతి చుక్క వర్షపు నీటిని సాధ్యమైనంత వరకు జిల్లాలోనే నిల్వ చేసి, భూగర్భ జలాలను రీచార్జ్ చేసేలా కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. రైతులు ఫార్మ్ పాండ్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చేలా అధికారులు అవగాహన కల్పించడంతో పాటు వారిని ప్రోత్సహించాలని సూచించారు. రైతులకు కేవలం ఆదేశాలు ఇవ్వడం కాకుండా ఫార్మ్ పాండ్స్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని అన్నారు. వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి, భవిష్యత్తులో బోర్లలో నీటి లభ్యత మెరుగుపడి పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని రైతులకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు.

క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేయాలి:

ఎం.పి.డి.ఓ లు, ఎం.పి.ఓ లు, ఏ. పి.ఓ లు తమ పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బందిని సమన్వయం చేసుకుని పనిచేయించాలని మధుసూదన్ నాయక్ అన్నారు. అవసరమైన చోట గ్రామసభలు నిర్వహించి, సర్పంచులు, ప్రజలను అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు.

మండల స్థాయిలో అధికారుల మధ్య సమన్వయం మరింత పెరగాలని, ప్రతి గ్రామంలో జరుగుతున్న పనులు, వాటి పురోగతి, ఎదురవుతున్న సమస్యలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.

ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి

ఉపాధి హామీ పనుల్లో లేబర్ మొబిలైజేషన్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో పెద్ద సంఖ్యలో యాక్టివ్ జాబ్ కార్డులు ఉన్నప్పటికీ, అందుకు అనుగుణంగా పనిదినాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రతి మండలంలో లేబర్ తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, కారణాలను విశ్లేషించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలు, కూలి చెల్లింపులు, ప్రభుత్వ పనుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని అభివృద్ధి సూచీల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు.

మండల స్థాయిలో పనిచేసే ఎంపీడీవోలు ప్రజలకు అత్యంత చేరువగా ఉండే కీలక అధికారులు అని పేర్కొంటూ, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా ముందుండి పనిచేయాలని సూచించారు.

అధికారుల సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలపాలని, ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని మధుసూదన్ నాయక్ కోరారు.

అంతకు ముందు, డి. ఆర్. డి.ఓ నరసింహులు, వి. జి. పి. పి ప్రణాళిక ను అన్ని శాఖల కన్వర్జెన్స్ తో రూపొందించుకోవాలని అన్నారు.

జిల్లా ఉద్యానశాఖ అధికారి వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, పశుసంవర్ధక శాఖ జె.డి శివానంద స్వామి, మత్స్యశాఖ డి.డి రాధ రోహిణి మాట్లాడుతూ వారి వారి శాఖల ద్వారా అమలుచేస్తున్న పథకాలు, చేపడుతున్న పనులు, వాటి నిర్వహణ, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆయా శాఖల ద్వారా చేస్తున్న, చేయబోయే పనులను కూడా గ్రామ పంచాయతీ ప్రణాళికలో పొందపరచుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్.పి.సి.ఈ.ఓ, ఇంచార్జ్ డి.పి.ఓ వెంకట రెడ్డి, అదనపు డి . ఆర్.డి.ఓ వామన రావు, అన్ని మండలాల ఎం.పి.డి ఓ లు, ఎ.పి.ఓ లు, ఈ.సి లు, టి.ఎ లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# నీట్ (పీజీ) పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

నిజామాబాద్, ఆగస్టు 29 :(విజన్ ఆంధ్ర )నీట్(పీ.జీ) పరీక్ష కేంద్రాలను కలెక్టర్ భవేష్ మిశ్రా శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో నీట్(పీ.జీ) పరీక్షకు 265 మంది అభ్యర్థులు హాజరు కానుండగా, అర్సపల్లిలోని ఏ.వీ ఎంటర్ ప్రైజెస్. మల్లారంలోని షిఫ్ట్ టెక్నాలజీస్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సందర్శించి నిశిత పరిశీలన జరిపారు. పరీక్షా కేంద్రాల్లో సరిపడా కంపూటర్లు, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, ఇంటర్నెట్ కనెక్షన్ ఇత్యాది సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చూడాలని, పరీక్షా కేంద్రాలలో తాగునీరు, వైద్య సదుపాయాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. నీట్(పీ.జీ) పరీక్ష నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎగ్జామ్ సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నీట్(పీ.జీ) పరీక్ష కొనసాగుతుందని, అభ్యర్థులు నిర్దీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీ.ఈ.ఓ అశోక్, డీ.ఐ.ఈ.ఓ రవికుమార్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, ఏ.సీ.పీ ప్రకాశ్, తహసిల్దార్లు వినయ్ కుమార్, హరికిషోర్, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు తదితరులు ఉన్నారు.

# RJR హెర్బల్ క్లినిక్ ఆకస్మిక తనిఖీ

మహబూబ్ నగర్ : జడ్చర్ల బస్టాండ్ సమీపంలోని RJR హెర్బల్ క్లినిక్ ను ఇలా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆసుపత్రిలో సేవలు అందించే వైద్యులు, ఇతర సిబ్బంది వివరాలు, రికార్డులు పరిశీలించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలకు అనుగుణంగా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి నమ్మకమును నిలబట్టుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఎయిడ్స్ ఒలెప్రసీ ప్రోగ్రాం అధికారి డా. ఏ.రాజు, డా. పులి విద్య, సుభాష్ చంద్ర పాల్గొన్నారు.



# జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ : జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, పారిశుధ్య, పౌర సేవల కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.

శనివారం అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని తన ఛాంబర్‌లో జడ్చర్ల మున్సిపాలిటీకి చెందిన అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని వివిధ విభాగాల పనితీరు, ఆయా విభాగాల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాల పురోగతిని విభాగాల వారీగా సమీక్షించారు.

మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల స్థితిగతులు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత నిర్వహణ, ప్రజలకు అందుతున్న మున్సిపల్ సేవలు, పన్నులు తదితర ఆదాయ వసూళ్ల పురోగతి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజలకు మున్సిపల్ సేవలు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టణంలో పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల నుంచి అందే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.



అదేవిధంగా మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంపొందించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న పన్నులు, ఇతర ఆదాయ బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనులను నిర్దేశిత ప్రమాణాలతో, నిర్దీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రతి విభాగం తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మున్సిపాలిటీ అభివృద్ధి , ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో కీలకపాత్ర పోషించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు.



## పోలీసులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళ వార్డు సభ్యులు

మెదక్/రేగోడ్ ఆగస్టు 29(విజన్ ఆంధ్ర ): రేగోడు మండల కేంద్రంలోని బసవేశ్వర్ చౌక్ వద్ద రేగోడు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బుజ్జమ్మ, హేమలత రేగోడ్ ఎస్సై పోచయ్య,పోలీసు సిబ్బందికి రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు ప్రజల రక్షణలో భాగంగా 24 గంటలు పనిచేస్తారని పండుగ సమయంలో కూడా ప్రజల సేవ కొరకు ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులకు ఎస్సై పోచయ్య కృతజ్ఞత శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు పోలీసు వారి ట్రాఫిక్ సూచనలు,నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని అన్నారు. ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

# అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

**- ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**- ఇంద్రారెడ్డినగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**



చేవెళ్ల, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర) : అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సూచించారు. చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి అనుబంధ గ్రామం ఇంద్రారెడ్డినగర్‌లో ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ. 10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శనివారం ఆయన శ్రీకారం చుట్టారు. మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, స్థానిక సర్పంచ్ పులుమామిడి అశోక్, బీజేపీ నాయకులు గోటూరి జయశంకర్ గౌడ్ లతో కలిసి ఎంపీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడానికి అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. సర్పంచ్ పులుమామిడు అశోక్ మాట్లాడుతూ... ఇంద్రారెడ్డినగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 10 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేయడం పట్ల ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, నాయకులు కంజర్ల ప్రకాష్, శ్రీశైలం, ప్రభాకర్ రెడ్డి, డా. మల్గారి వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, సామ మాణిక్య రెడ్డి, గుండన్నగారి వెంకట్ రెడ్డి, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, మండల, మున్సిపల్ అధ్యక్షులు మున్నూరు శ్రీకాంత్, అత్తెల్లి అనంత్ రెడ్డి, కౌన్సిలర్స్ పెద్దోళ్ల దయాకర్, కరికే సతీష్, శేఖర్ గౌడ్, పీసరి శ్రీకాంత్ రెడ్డి, జయసింహారెడ్డి, చీర శ్రీనివాస్ యాదవ్, సాయిరామ్ గౌడ్, భీమ్ రెడ్డి, బర్ల కృష్ణ, కుమ్మరి కృష్ణ, ఇంద్రసేనారెడ్డి, ధనుష్ రెడ్డి, కరుణాకర్ గౌడ్, సందీప్ గౌడ్, బిజెపి మండల నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడాస్ఫూర్తితో పాటు మాతృభాషపై అభిమానం పెంపొందాలి

**- శశిపాల్‌రెడ్డి**

**- సంస్కృతి పాఠశాలలో జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవం**

చేవెళ్ల, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తితో పాటు మాతృభాషపై అభిమానం పెంపొందించాలని సంస్కృతి పాఠశాల కరస్పాండెంట్ అత్తెల్లి శశిపాల్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధి పామేనలోని సంస్కృతి పాఠశాలలో మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని శనివారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించడంతో పాటు ప్రసంగాలు, పద్యపఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తే, మాతృభాష, సాంస్కృతిక విలువలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని శశిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రెహానా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పల్లె ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- పలు ఆరోగ్య కేంద్రాల్లో ఎన్‌హెచ్‌ఎం డీపీఓ దేవిదాస్ నాయక్ జాదవ్ తనిఖీ**



నార్నూర్,ఆగస్టు 29(విజన్ ఆంధ్ర):గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఎన్‌హెచ్‌ఎం డీపీఓ దేవిదాస్ నాయక్ జాదవ్ సూచించారు. శనివారం మండలంలోని గుంజాల, నాగల్‌కొండ ఏఎంఎం కేంద్రాలతో పాటు తాడిహత్నూర్, హస్నాపూర్ ఎస్సీ ఆరోగ్య కేంద్రాలను ఆయన సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, ఆరోగ్య రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. గ్రామీణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆరోగ్య కేంద్రాల ద్వారా అవసరమైన సేవలను సకాలంలో అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రధానంగా గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలతో వచ్చే ప్రజలకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగి పట్ల సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని డీపీఓ పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, మందులు, వైద్య పరికరాల వినియోగంపై కూడా ఆయన ఆరా తీశారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువయ్యేలా క్షేత్రస్థాయిలో సిబ్బంది నిరంతరం పర్యటించాలని, ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని డీపీఓ దేవిదాస్ నాయక్ జాదవ్ తెలిపారు. ఈ పర్యటనలో ఆయా ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొని కేంద్రాల్లో అందుతున్న వైద్య సేవలు, చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాల వివరాలను డీపీఓకు వివరించారు.

# 31 డిమాండ్లపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**పరిష్కారమైన 24 సమస్యలు ఏవో చెప్పాలి..**

**మిగిలిన ఏడు డిమాండ్లపై స్పష్టత ఇవ్వాలి**

బెల్లంపల్లి, ఆగస్టు 29: సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ 31 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చి పోరాటానికి సిద్ధమైన నేపథ్యంలో యాజమాన్యంతో జరిగిన చర్చల్లో 24 సమస్యల పరిష్కారానికి అంగీకారం లభించిందని పేర్కొనడంపై విప్లవ కార్మిక సంఘాలు ప్రశ్నలు లేవనెత్తాయి.

అసలు 31 డిమాండ్లు ఏమిటి? వాటిలో పరిష్కారానికి అంగీకరించిన 24 సమస్యలు ఏవి? మిగిలిన ఏడు డిమాండ్లు ఏమిటి? అనే వివరాలను కార్మికులకు వెల్లడించాలని డిమాండ్ చేశాయి. హైదరాబాద్ సహాయ కార్మిక కమిషనర్ సమక్షంలో యాజమాన్యంతో జరిగిన చర్చల పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని కోరాయి.

ఏ సమస్యపై ఎలాంటి ప్రతిపాదన చేశారు.. యాజమాన్యం దేనికి అంగీకరించింది.. ఎప్పటిలోగా అమలు చేస్తామని హామీ




ఇచ్చింది.. అనే వివరాలను లిఖితపూర్వకంగా కార్మికుల ముందుంచాలని పేర్కొన్నాయి.

గతంలోనే అమలైన, యాజమాన్యం ఇప్పటికే అంగీకరించిన అంశాలను ఇప్పుడు పోరాటం చేసి సాధించినట్లు చెప్పుకోవడం సరికాదని విమర్శించాయి. చర్చల ద్వారా కొత్తగా సాధించిన అంశాలేమిటో కార్మికులకు స్పష్టంగా తెలియజేయాలని కోరాయి.

వేతనాలు, భత్యాలు, ప్రోత్సాహకాలు, ఆదాయపు పన్ను, సహజ మరణం సంభవించిన కార్మికుల కుటుంబాలకు పరిహారం, వారసత్వ ఉద్యోగాలు, ఖాళీ పోస్టుల భర్తీ, కొత్త ఉద్యోగాలు, పదోన్నతులు, బదిలీలు, ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాల మెరుగుదల తదితర అంశాలపై చేసిన డిమాండ్ల వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశాయి. 24 సమస్యల పరిష్కారానికి అంగీకరించినట్లయితే వాటి అమలు గడువు, యాజమాన్యం ఇచ్చిన హామీలను వెల్లడించాలని, మిగిలిన ఏడు డిమాండ్లపై స్పష్టత ఇవ్వాలని కోరాయి. కార్మికులను చీకట్లో ఉంచకుండా చర్చల పూర్తి వివరాలతో పాటు లిఖితపూర్వక ఒప్పందాన్ని బహిర్గతం చేయాలని, తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని విప్లవ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. మణిరామ్‌సింగ్, పోషమల్లు, రాష్ట్ర కార్యదర్శి, అంబాల మహేందర్, రాష్ట్ర నాయకులు, గజ్జె దుర్గయ్య, కాంట్రాక్టు కార్మికుల సంఘం బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు, కైదల మధునయ్య, బెల్లంపల్లి పట్టణ నిర్వాహకుడు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతుంది

**–ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



ఉట్నూర్, ఆగష్టు 29, (విజన్ ఆంధ్ర) : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉట్నూర్ మండలం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఐటీడీఏ పివో మంద మకరందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా ర్యాలీలో ఎమ్మెల్యే బొజ్జు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా ప్రదర్శించిన నృత్యాలను తిలకించిన ఎమ్మెల్యే బొజ్జు వారిని అభినందించారు. ఇటీవల వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాణించిన క్రీడాకారులను ఎమ్మెల్యే బొజ్జు ఘనంగా సన్మానించి, వారి ప్రతిభను అభినందించారు. అనంతరం క్రీడా విద్యార్థులకు ఎమ్మెల్యే స్వయంగా స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించవచ్చని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు క్రీడా రంగంలో తమ ప్రతిభను చాటుతూ మన ప్రాంతానికి, మన రాష్ట్రానికి, మన దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే బొజ్జు హామీ ఇచ్చారు. యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకుని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

చేవెళ్ల, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేసిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమాలపై శనివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డులో గల అట్లాస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేవెళ్ల నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోకుండా పాలన సాగిస్తున్న తీరును ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రభుత్వం చేపట్టిన, చేపట్టని కార్యక్రమాలను ప్రజల ముందుంచేందుకు పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 'వెయ్యి రోజుల వైఫల్యాలపై' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వైఫల్యాలను ఎండగట్టాలి

గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల వారీగా కార్యక్రమాలను చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పార్టీ శ్రేణులకు సూచించారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు తదితర వర్గాలకు ఇచ్చిన హామీల అమలు తీరును ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు గుర్తుచేయాలని సూచించారు. నిరసన కార్యాచరణ..

సెప్టెంబర్ 1: తెలంగాణ భవన్ లో సర్కార్ పై చార్జ్ షీట్

సెప్టెంబర్ 2: ఆరు గ్యారెంటీలు, 420 హామీల మోసంపై నిరసనలు, బాకీ కార్డుల పంపిణీ

సెప్టెంబర్ 3: వ్యవసాయ విధ్వంసంపై రైతు సదస్సులు, హైదరాబాద్ లో 22 డివిజన్ల పై నిరసనలు

సెప్టెంబర్ 4: మహిళలు, దివ్యాంగులతో సదస్సులు

సెప్టెంబర్ 5: విద్యార్థులు, యువతతో భారీ ర్యాలీలు

సెప్టెంబర్ 6: హైదరాబాద్, గ్రామాల్లో సమస్యలపై ర్యాలీలు

సెప్టెంబర్ 7: కాంగ్రెస్ హామీల వైఫల్యంపై ప్రజావాణిలో వినతిపత్రాలు

సెప్టెంబర్ 8: వారం రోజుల పోరాటంపై ప్రెస్ మీట్లు, అంబేద్కర్ విగ్రహాలకు ఘన నివాళి

సెప్టెంబర్ 10: ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నిరసనలకు బీఆర్ఎస్ సంఘీభావం కార్యక్రమాలతో

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనను ప్రజలకు వివరించేలా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ ఇంచార్జి దేశమొల్ల ఆంజనేయులు, బీఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మొయినాబాద్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, షాబాద్ మండలాధ్యక్షుడు నర్సింగ రావు, శంకర్ పల్లి మున్సిపల్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, శంకర్ పల్లి మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, నవాబ్ పేట్ మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, చేవెళ్ల మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తోట శేఖర్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు మంగమ్మ మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, దూత మల్లేష్, సువర్ణ చందు, మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొంపల్లి అనంత్ రెడ్డి, ఆనంద్, పట్లోళ్ల హన్మంత్ రెడ్డి, గోనె కరుణాకర్ రెడ్డి, రామా గౌడ్, అంజన్ గౌడ్, శేఖర్ రెడ్డి, ఊరడి రాంప్రసాద్, వీరాంజనేయులు, వీరస్వామి, పాండు గౌడ్, శేరి రాజు, దర్శన్, ఎదిరే రాములు, వెంకటేశ్, మహేందర్, మైనార్టీ నాయకులు జాహెద్, సర్పంచ్ లు బార్లపల్లి మల్లారెడ్డి, లక్ష్మీప్రసన్నశేఖర్, ఆసిఫ్, పృథ్వీరాజ్, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షుడి ఎంపికకు అభిప్రాయ సేకరణ

కడ్తల్ ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర) : రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్ (ఎస్ఎస్ఏ) కార్యక్రమాన్ని కడ్తాల్‌లో నిర్వహించారు. ఏఐసీసీ సూచనల మేరకు క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించేందుకు కడ్తాల్ మండలం లోని ఎస్ఎల్ఆర్ గార్డెన్‌లో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సంస్థాగత సంప్రదింపుల సమావేశం జరిగింది. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కర్ణాటక ఎమ్మెల్సీ, ఏఐసీసీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ పి.వి. మోహన్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్ణాటక ఎమ్మెల్సీ, ఏఐసీసీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ పి.వి. మోహన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే సంఘటన్ సృజన్ అభియాన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వం, ఆలోచనలు, మార్గదర్శకత్వంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసేందుకు కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. కామ్‌దార్––నైతికత––లక్ష్యం––వ్యూహం అనే స్ఫూర్తితో పార్టీ కోసం నిరంతరం పనిచేసే నాయకత్వాన్ని తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాసేవలో నైతికత, కాంగ్రెస్ సిద్ధాంతాలపై స్పష్టమైన లక్ష్యం, ఎన్నికలు మరియు సంస్థాగత నిర్మాణంపై సమర్థవంతమైన వ్యూహం కలిగిన నాయకత్వంతోనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణతో పాటు అన్ని వర్గాలను



కలుపుకుని ముందుకు సాగడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని వివరించారు. సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని పటిష్టం చేసి, ప్రజలతో నిరంతరం అనుసంధానమయ్యే బలమైన సంస్థాగత వ్యవస్థను ఏర్పాటు చేయడమే లక్ష్యమని పి.వి. మోహన్ తెలిపారు. డీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికలో క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపించే, అందరినీ కలుపుకుని పనిచేసే, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే నాయకత్వాన్ని పారదర్శక విధానంలో ఎంపిక చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్ష పదవికి పోటీలో ఉన్న అభ్యర్థులు సమావేశానికి హాజరై పార్టీ అభివృద్ధికి సంబంధించిన తమ అభిప్రాయాలు, సూచనలను అబ్జర్వర్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరసింహ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, రఘురాములు, డీసీసీ కార్యదర్శి రమణారెడ్డి, ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్, పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మండల పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్, తలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, కడ్తాల్ మండల పార్టీ అధ్యక్షులు పోతుగంటి శంకర్, ఆమనగల్ టౌన్ అధ్యక్షులు అవ్వారి శివలింగం, బిచ్య నాయక్, మండ్లి రాములు, గురిగల్లా లక్ష్మయ్య, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి దశరథం, కడ్తాల్ సర్పంచ్ భిక్షపతి, డీసీసీ నాయకులు అంజయ్య గుప్తా, నేనావత్ భీక్య నాయక్ లక్ పతి నాయక్ లు రావిచ్చాడు మహేందర్ రెడ్డి కొండల్ రెడ్డి కృష్ణ నాయక్ హన్మ నాయక్ పర్వతాలు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవికాంత్ గౌడ్ తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దళపతి గౌడ్ సర్పంచులు మహేందర్ గౌడ్ ప్రేమ జవహర్లాల్, కర్ణాకర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు రమాదేవి బాల్రాజ్ హీర సింగ్ రాజేష్ రమేష్ యాదవ్ మార్కెట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకట్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి అజీమ్ అంజయ్య సేటు డిగ్రీ కృష్ణ బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ అధ్యక్షుడు శ్రీకాంత్ తలకొండపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివకుమార్ రాజేందర్ నాయక్ గట్టుపల్ దేవిడ్ శ్రీశైలం మోహన్ చెన్నకేశవులు కిలారి రమేష్ సంతోష్ బాలరాజ్ జుట్టు తిరుపతి మల్లేష్ జాంగిర్ బాబా సాయి రెడ్డి జాంగిర్ అలీ మంచి మహేష్ చేగురు మహేష్ తదితరులు పాల్గొన్నారు..



## యశోద ఆసుపత్రిలో పలువురు చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర) : సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు బాధితులను ఆర్మూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి. ఈ సందర్భంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారిని ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు వైద్యులతో మాట్లాడి అందుతున్న వైద్యం ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నా రు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గారు ఆకాంక్షించారు ఈ కష్ట సమయంలో తాము అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చా రు..

## ఎస్ఐ ని సన్మానించిన పోలీస్ స్టేషన్ సిబ్బంది



జన్నారం, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర) : జన్నారం ఎస్ఐ జి. ఉదయ్ కిరణ్ ను స్టేషన్ సిబ్బంది ఘనం గా సన్మానించారు. ఇటీవల జరిగిన రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ యునియన్ ఎన్నికల లో జన్నారం ఎస్ ఐ జి ఉదయ్ కిరణ్ ను మంచి ర్యాల సబ్ డివిజన్ రిప్రజెంటేటివ్ గా అదేవి దంగా ఇదే స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జే. లింగన్నను లక్సెట్టి పేట సర్కిల్ రిప్రజేంటిటివ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకు న్న సందర్భంగా శనివారంరోజున ఈ ఇద్దరు అధికా రులను స్టేషన్ సిబ్బంది సన్మానించి అభినందించా రు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఉదయ్ కిరణ్ మాట్లా డుతూ పోలీస్ సిబ్బంది హక్కుల పరిరక్షణ వారి సమస్యల పరిష్కారం వారి సంక్షేమం కొరకు అంద రి సహకారంతో కృషిచేస్తానని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది అందరు పాల్గొ న్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆయేషా అమెర్ జన్మదిన వేడుకలు...



బోధన్, ఆగష్టు29 (విజన్ ఆంధ్ర) : బోధన్ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమెర్ సతీమణి,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి అయేషా ఫాతిమా అమెర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఆమె జన్మదినం సందర్భంగా చేపట్టిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి, విద్యార్థులకు ఆయేషా ఫాతిమా చేతుల మీదుగా 300 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, 100 స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే చింతకుంట అనాథ ఆశ్రమంలో వృద్ధులకు నూతన వస్త్రాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, మండలాల అధ్యక్షులు నర్సన్న, సంజీవ్, శ్రీరామ్, భూమారెడ్డి, నర్సింగ్ రావు కౌన్సిలర్లు మొబీన్, ముషీర్ బాబా, అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తోట శ్రీనివాస్, శంకర్ గౌడ్, గణేష్, నరేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 42 మంది ఓటర్ల వెరిఫికేషన్ పూర్తి

చౌటకూర్, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని ఓటర్ల జాబితా ప్రత్యేక పరిశీలనలో భాగంగా శనివారం 42 మంది ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయింది. పోలింగ్ స్టేషన్ (పీఎస్) నంబర్ 257 షేర్ రాంరెడ్డిగూడెం గ్రామానికి చెందిన 34 మంది, పీఎస్ నంబర్ 258 బిద్రిగూడెం గ్రామానికి చెందిన 8 మంది ఓటర్లకు అధికారులు గతంలో నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో నోటీసులు అందుకున్న 42 మంది ఓటర్లు శనివారం హాజరై తమ ధ్రువీకరణ పత్రాలను సమర్పించారు. ఎంపీడీవో, ఏఈఆర్ఓ కె. శంకర్ పర్యవేక్షణలో అధికారులు ఆ పత్రాలను నిశితంగా పరిశీలించి, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండేందుకే ఈ పరిశీలన చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లింగ గౌడ్, సూపర్‌వైజర్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, బీఎల్ఓ రమాదేవి, సర్పంచ్ భాస్కర్, ఉపసర్పంచ్ చంద్రయ్య, గ్రామ పెద్ద ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథలైన చిన్నారులకు విద్యా సాయం చేయాలి -పెందోర్ దాదిరావు

ఉట్నూర్, ఆగష్టు 29, (విజన్ ఆంధ్ర) : నార్నూర్ మండలంలోని గుంజల గ్రామానికి చెందిన కుంరం దొందురావు గత వారం రోజుల క్రితం మృతి చెందడంతో ముగ్గురు చిన్నారులు అనాథలుగా మిగిలారు. చిన్నారులకు మెరుగైన విద్య అందించేందుకు కుంరం విజయ్ ను ఏకలవ్య పాఠశాలలో 7వ తరగతిలో సీటు మంజూరు చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందోర్ దాదిరావు, కుంరం విజయ్ తరపున ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందును కలిసి విజ్ఞప్తి చేశారు. విజయ్ విద్యకు ఇబ్బంది కలగకుండా ఏకలవ్య పాఠశాలలో సీటు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. దీనిపై ప్రాజెక్టు అధికారి సానుకూలంగా స్పందిస్తూ రెండు రోజుల్లో సీటు మంజూరు చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విజయ్ కుమార్ చెల్లిని 3వ తరగతిలో లోకారి గురుకుల పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కూడా నాయకులు అధికారులను కోరారు.



ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నార్నూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెస్రం మోతిరాం, మం డల కార్యదర్శి కుంరం దానరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా తో శారీరక, మానసిక వికాసం పెరుగును

బోథ్. ఆగస్టు 29. (విజన్ ఆంధ్ర) యోగతో శారీరక, మానసిక వికాసం కలుగుతుందని యోగ శిక్షకురాలు మునిగెల యోగిత అన్నారు. శనివారం బోథ్ మండల కేంద్రంలోని మాడల్ స్కూల్ లో విద్యార్థులచే యోగాసనాలను వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, శ్వాస నియంత్రణ మెరుగుపడతాయని తెలిపారు. శరీరంలో వశ్యత, సమతుల్యత పెరగడంతో పాటు మంచి నిద్ర, ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో చదువుపై శ్రద్ధ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు యోగా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య పాఠశాల--3 కార్యక్రమంలో భాగంగా కాగ్నిటివ్ ముద్రలను కొత్తగా చేర్చినట్లు యోగిత తెలిపారు. కాగ్నిటివ్ ముద్రను యోగా, ధ్యానంతో కలిపి సాధన చేయడం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత పెరగడంతో పాటు మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడానికి సహాయపడుతుంద న్నారు. చదువుతున్న సమయంలో దృష్టిని కేంద్రీకరించుకోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, శ్రద్ధను మెరుగుపరుచుకోవడంలో ఇది ఉ పయోగపడుతుందని తెలిపారు. క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత, చదువుపై ఆసక్తి పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల



బోథ్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు భోజన్న, నితిన్ ,సుధారాణి, హేమలత, కృష్ణ జ్యోతి, తిరుపతి రెడ్డి, పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కించిన ఎమ్మెల్యే బోజ్జు వారిని అభినందించారు. ఇటీవల వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాణించిన క్రీడాకారులను ఎమ్మెల్యే బోజ్జు ఘనంగా సన్మానించి, వారి ప్రతిభను అభినందించారు. అనంతరం క్రీడా విద్యార్థులకు ఎమ్మెల్యే స్వయంగా స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించవచ్చని, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు క్రీడా రంగంలో తమ ప్రతిభను చాటుతూ మన ప్రాంతానికి, మన రాష్ట్రానికి, మన దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే బొజ్జు హామీ ఇచ్చారు. యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకుని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# ప్రతి అర్హుడైన ఓటును కాపాడేందుకు బిఎల్ఎ2లు ప్రధాన బాధ్యతగా పనిచేయాలి

## సిద్ధిపేట బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 29 : సర్ డ్రాఫ్ట్ ఓటర్ జాబితా అనంతరం సర్ రెండవ విడత కార్యక్రమంపై సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అసెంబ్లీ స్థాయి బిజెపి బూత్ అధ్యక్షులు, బిఎల్ఏ2ల అవగాహన సమావేశం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి అధ్యక్షతననిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ విశిష్ట అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బిజెపి సర్ జోనల్ ఇన్‌చార్జి కటకం ఆంటోనీ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియలో ప్రతి అర్హుడైన భారతీయ పౌరుడి ఓటు హక్కు పరిరక్షించడమే బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల




ప్రధాన బాధ్యత అన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో పేర్లు లేని వారు నోటీసులు అందుకున్న వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలు సమర్పించి తమ పేర్లను ఓటర్ జాబితాలో కొనసాగించుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. కటకం ఆంటోనీ రెడ్డి మాట్లాడుతూ నోటీసులు అందుకున్న ఓటర్లకు ఏయే పత్రాలు సమర్పించాలి, అభ్యంతరాలు, క్లెయిమ్‌లను ఎలా దాఖలు చేయాలి, కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా ఎలా నమోదు చేయాలి, చిరునామా మారినవారు ఎలాంటి ప్రక్రియను అనుసరించాలి అనే అంశాలను బూత్ అధ్యక్షులు బిఎల్ఏ 2లకు క్షుణ్ణంగా వివరించారు. ప్రతి బూత్ పరిధిలో అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కుకు దూరం కాకుండా ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాను పరిశీలించాలని, సర్ పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు సతీష్ కుమార్, విభూషన్ రెడ్డి, ఖమ్మం వెంకటేశం, మాచర్ల కుమారస్వామి, పైడిపల్లి పృథ్విరాజ్, నునవాత్ మోహన్ నాయక్, తోట స్వరూప, నియోజకవర్గం పార్టీ అధ్యక్షులు బుక్యా సంపత్ నాయక్, రామంచ మహేందర్ రెడ్డి, పోలోజు సంతోష్, దంచానల శ్రీనివాస్, శ్రీరామోజు శ్రీనివాస్, మంతుర్తి శ్రీకాంత్ యాదవ్, వెల్దండి రాజేంద్రప్రసాద్, బూత్ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# రా చెరువులో చేపల మృత్యువాత..

**- కెమికల్ నీటితోనే చనిపోయాయన్న అనుమానాలు..**

**- శాంపిల్లు సేకరించిన హైడ్రా అధికారులు**

**- కలుషిత నీటిని వదిలిన కంపెనీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని మత్స్యకారుల డిమాండ్**

బోడుప్పల్, ఆగస్టు 29(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ రా చెరువులో పెద్ద సంఖ్యలో చేపలు మృత్యువాత పడటం కలకలం రేపింది. చెరువులోకి కెమికల్ కలిసిన నీరు చేరడంతోనే చేపలు చనిపోయి ఉంటాయని స్థానికులు, మత్స్యకారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న హైడ్రా అధికారులు చెరువును పరిశీలించి, మృతి చెందిన చేపలు, చెరువులోని నీటి శాంపిళ్లను సేకరించారు. చెరువుకు సమీపంలోని పలు ప్రాంతాల నుంచి రసాయనాలతో కూడిన వ్యర్థ నీటిని అక్రమంగా వదులుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని మత్స్యకారులు చెబుతున్నారు. రసాయనాలు కలిసిన నీరు చెరువులోకి చేరడంతో చేపలు పెద్ద సంఖ్యలో మృత్యువాత పడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన చేపల శాంపిళ్లతో పాటు నీటి నమూనాలను అధికారులు పరీక్షలకు పంపనున్నట్లు తెలిసింది. పరీక్షల నివేదిక ఆధారంగా చేపల మృతికి అసలు కారణం ఏమిటనేది తేలనుంది. మరోవైపు చెరువులోకి కలుషిత నీటిని వదులుతున్న సంస్థలు, పరిశ్రమలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు.

కలుషిత నీటిపై నిఘా ఏదీ?

చెరువుల్లోకి రసాయన వ్యర్థాలు చేరకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్థానికులు కోరుతున్నారు. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా కెమికల్ నీటిని చెరువులోకి వదిలినట్లు నిర్ధారణ అయితే సంబంధిత కంపెనీలపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# సమానత్వం కోసం అన్నా బహుసాటే సేవలు చిరస్మరణీయం

**-- టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**

గాదిగూడ, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర) : సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం అన్నా బహుసాటే చేసిన సేవలు చిరస్మరణీయమని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురంభీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. శనివారం గాదిగూడ మండల కేంద్రంలో అన్నా బహుసాటే జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుగుణక్క అన్నా బహుసాటే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమానత్వం సాధనకు అన్నా బహుసాటే చేసిన కృషి ఆదర్శప్రాయమన్నారు. ఆయన ఆశయాలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత అన్నా బహుసాటే జీవితాన్ని, సేవలను ఆదర్శంగా తీసుకుని సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. అన్నా బహుసాటే ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సుగుణక్క కోరారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు,



కార్యకర్తలు అన్నా బహుసాటే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిడాం వామన్, మాజీ మండల అధ్యక్షుడు గేడాం పరుశరాం, ఉపాధ్యక్షుడు మండాడి జాకు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షురాలు గీత, నాయకులు మాడావి భారత్, మాజీ వైస్ ఎంపీపీ మార్శవనే యోగేష్, గేడాం షెడ్ము, కుంరం గంగారాం, షెడ్యూల్ కులాల జిల్లా నాయకులు అనిల్ మోటారే, వీలాష్, అంబ్లె ఉదయ్, నాగోరావ్, తదితరులతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీగా పుల్లూరి మోహన్‌రావు

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

బెల్లంపల్లి, ఆగస్టు 29 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి సింగరేణి సివిల్ విభాగంలో టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీగా పుల్లూరి మోహన్‌రావు నియమితులయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పుల్లూరి మోహన్‌రావును మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుల్లూరి మోహన్‌రావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించిన నాయకులకు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తానన్నారు. సివిల్ విభాగంలోని కార్మికులకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.



టీబీజీకేఎస్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కార్మికుల కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. కార్మికుల సహకారం, నాయకుల మార్గదర్శకత్వంతో తన బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తిస్తానని మోహన్‌రావు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ పుల్లూరి మోహన్‌రావుకు ఫిట్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో ఆయన చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అనంతరం నాయకులు, కార్మికులు మోహన్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు

# డిపో అభివృద్ధికి ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలి

**- బెస్ట్ ఇ.పీ.కే తెచ్చిన కండక్టర్ ను సన్మానించిన డిపో మేనేజర్ ఎన్. వెంకన్న**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఆగష్టు 29 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ డిపో ఉద్యోగులందరూ సమన్వయంతో పని చేసినప్పుడే లాభాల బాట పడుతుందని అందుకు అందరూ ఉద్యోగులు కృషి చేయాలని హుస్నాబాద్ డిపో మేనేజర్ ఎన్. వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపి ప్రయాణికులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా గమ్యస్థానాలకు చేర్చేందుకు కృషిచేసిన హుస్నాబాద్ ఆర్టీసీ డిపో కండక్టర్ డ్రైవర్లకు అభినందనలు తెలిపారు. అందులో భాగంగా రాఖీ పౌర్ణమి రోజు బెస్ట్ ఇపికే తెచ్చిన కండక్టర్ జి. జ్యోతిని డిపో మేనేజర్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఇలాగే అందరూ ఉద్యోగులు ఆదర్శంగా తీసుకొని డిపో అభివృద్ధికి కృషి చేయాలని మేనేజర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఐ సారయ్య సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశాలలో రాఖీ పండుగ జరుపుకున్న మండలవాసులు

? జన్నారం, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో గల్ఫ్ దేశాలలో మండల గల్ఫ్ కార్మికులు ఘనంగా రాఖీ పండుగ జరుపుకున్నారు. ఉపాధి కోసం దుబాయ్, సౌదీ, ఒమన్ వివిధ దేశాలకు వెళ్లిన జన్నారం మం డల గల్ఫ్ కార్మికులు తమ మధ్య ఉన్న సోదరభా వాన్ని, ఆత్మీయతను చాటు కుంటూ శుక్రవారం రో జున రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమన్న, యూఏ ఈ దుబాయ్ శాఖ అధ్య క్షులు ఏరుకల రాజుగౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలజీ శ్రీనివాస్,ఒమన్ శాఖ అధ్యక్షులు జవుదాల సత్తన్న, కోఆర్డినేటర్ గోగు దేవరాజు, ఉప్పు సురేష్,

లు అక్కడ నివసిస్తున్న సోదరులకు ఒకరికి ఒకరు రాఖీ కట్టి తమలో ఉన్న సోదరాభావాన్ని వ్యక్తపరు స్తూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నా రు..ఈ సందర్భంగా శనివారం రోజున విలేకరులతో వారు చరవాణిలో మాట్లాడుతూ పలు భావోద్వేగ విషయాలను పంచుకున్నారు. అక్కాచెల్లెళ్ల చేతుల మీదుగా రాఖీ కట్టించుకోవాల్సిన పవిత్ర సందర్భం లో స్వగ్రామాలకు వెళ్లే అవకాశం లేక గల్ఫ్ దేశాల్లో ఉన్న తోటి కార్మికులతో ఒకరికొకరు రాఖీలు కట్టు కుని తమ అనుబంధాన్ని చాటుకున్నారని రాఖీ అంటే కేవలం ఒక దారం మాత్రమే కాదని అది ఆ ప్యాయత, అనుబంధం, ఆత్మీయతకు ప్రతీక అని పేర్కొన్నారు. అక్కాచెల్లెళ్ల కూతుళ్ళ ప్రేమను ప్రత్య క్షంగా ఆస్వాదించలేకపోవడం బాధాకరమైనప్ప టికీ కుటుంబాలకు దూరమైనా మనసులకు దగ్గ రగానే ఉన్నాయి అనే సందేశంతో ఈ వేడుకలు జరుపుకున్నామని తెలిపారు.

# నేపాల్ వరదల్లో వనపర్తి జిల్లా వాసి

నేపాల్ వరదల్లో చిక్కుకున్న పర్యాటకుల్లో వనపర్తి జిల్లా వీపనగండ్లకు చెందిన శ్వేత పుట్ట ఉన్నారు. ఈమెకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పాపిరెడ్డి పాళెంకు చెందిన సురేశ్రెడ్డితో వివాహ మైంది. భర్త, కుమారుడు అనీశ్రెడ్డితో కలిసి అమెరికాలో ఉంటూ ఉద్యోగం చేస్తు న్నారు. ఇటీవల ఈశా ఫౌండేషన్, ఈశా గ్రూప్ ఏజెన్సీల సహకారంతో ఆమె టిబెట్ మీదుగా మానసరోవర్కు వెళ్తున్నట్లు తెలిసింది. నేపాల్లో ఆకస్మిక వరదలు రావడం.. కమ్యూనికేషన్, నెట్ వర్కింగ్ వ్యవస్థ నిలిచిపోవడంతో ఆమె ఆచూకీ లేక తల్లిదండ్రులు, కుటుంబీకులు ఆందోళన ఆచూకీ తెలియక కుటుంబ సభ్యుల ఆందోళన చెందుతున్నారు. హైదరాబాద్, ఢిల్లీలోని సమాచార కేంద్రాలకూ క్షేమ సమాచారం అందక హైదరాబాద్లో ఉంటున్న ఆమె సోదరుడు మధుసూదన్రెడ్డి నేపాల్ రాజ దాని కాఠ్మాండూకు చేరుకున్నారు. ఆమె భర్త సురేశ్ రెడ్డి సైతం అమెరికా నుంచి అక్కడికి చేరుకుని నిరీక్షిస్తున్నారు. ఆమె సోదరుడు మధుసూదన్ రెడ్డితో 'న్యూస్' టుడే' మాట్లాడగా.. నేపాల్ నుంచి ఏ సమాచారం అందడం లేదని.. చైనా, టిబెట్ నుంచి సమాచారం రావాల్సి ఉందని అక్కడి సమాచార కేంద్రం వారు చెప్పారని పేర్కొ న్నారు. కుటుంబ సభ్యులతో శ్వేత సోమ వారం మాట్లాడిందని.. బుధవారం నుంచి కాలేవని కుటుంబ సభ్యులు తెలిపారు.

# 7 వ రోజుకు చేరిన నిరాహార దీక్ష

జన్నారం, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండలకేంద్రంలో టైగర్ జోన్ రద్దు కొరకు చేస్తున్న నిరాహార దీక్ష 7 వ రోజుకు చేరింది. మండలకేంద్రా నికి చెందిన సామాజిక కార్యకర్త శ్రీరాముల భూమా చారి కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేయాలని డా , బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు చేస్తున్న నిరాహా ర దీక్షకు ప్రజలనుండి మంచి స్పందన లభిస్తుంది. ప్రతిరోజు వివిధ వర్గాల ప్రజలు దీక్షా శిబిరానికి చే రుకొని అయనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నా రు. ఈ సందర్భంగా బూమచారి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలతో పాటు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికే నేను దీక్షలు చేస్తున్నానని ప్రజల ఆశీ ర్వాదంతో ప్రజా విజయం సాధిస్తామని అయన దీ మా వ్యక్తం చేశారు. అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై దృష్టి సారించి సమస్యను పరిష్క రించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రూ.10 లక్షలతో రామన్నగూడలో సీసీ రోడ్డు శిలాఫలకం ఆవిష్కరించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

చేవెళ్ల, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని రామన్నగూడ వార్డులో రూ.10 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో సీసీ రోడ్డు నిర్మించారు. ఈ రోడ్డుకు సంబంధించిన శిలాఫలకాన్ని శనివారం ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, స్థానిక కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రోడ్ల అభివృద్ధితో ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యం కల్పించడంతో పాటు వార్డుల అభివృద్ధికి అవసరమైన నిధులు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్ మాట్లాడుతూ... ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేయించామని తెలిపారు. రానున్న రోజుల్లో వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, నాయకులు డా. మల్గారి వైభవ్ రెడ్డి, శ్రీశైలం, ఆంజనేయ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, కంజర్ల ప్రకాష్, కరికే సత్యం, కాసుల నాగరాజు గౌడ్, పీసరి శ్రీకాంత్ రెడ్డి,



జయసింహారెడ్డి, తాటికొండ కర్ణాకర్ గౌడ్, వెంకటేష్ పాగ, మాటుగూడెం మల్లేశం, దామరగిద్ద ఆంజనేయులు, నడిమొల్ల భరత్, పోషనోళ్ల మల్లేశం, కందికొండ దామోదర్, మంగలి శివకుమార్, దామరగిద్ద హరి, కృష్ణ, మంగలి నారాయణ, చాకలి బాబు, దామరగిద్ద నర్సింలు, డి.మల్లేశం, బి మల్లేశం,
పెద్దోళ్ల గోపాల్, అనిల్, శ్రీధర్, వడ్ల నరేష్, బంటు పురుషోత్తం, చాకలి శంకరయ్య, దుంప శ్రీరాములు, కొనల బుచ్చయ్య, పోతిరెడ్డి నాగయ్య, నాగరాజు, బంటు అంజయ్య, ఎడ్ల సురేందర్ రెడ్డి, సంపత్, మాణిక్యం ఎండి ఇర్ఫాన్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దామరకుంటలో గ్రామ దేవతల పండుగలు ప్రారంభం

### -రెండు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగుతాయి

### -స్థానిక సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్

మార్కుక్ ఆగస్టు 29,(విజన్ ఆంధ్ర ) : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో శనివారం గ్రామ దేవతల పండుగలు అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. గ్రామంలోని శతాబ్దాల నాటి సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ, గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఈ ఉత్సవాలను ఘనంగా మొదలుపెట్టారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి,ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను కాంక్షిస్తూ గ్రామస్తులందరి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా గ్రామ దేవతలైన పెద్దమ్మ తల్లి,దుర్గమ్మ తల్లి,పోచమ్మ తల్లితో పాటు గ్రామ రక్షణ దేవత అయిన బొడ్రాయికి భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించనున్నారని పేర్కొన్నారు.రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ఈ ఆధ్యాత్మిక ఉత్సవాల్లో గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని సర్పంచ్ కోరారు.గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం,గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బాలనర్సింలు, నాయకులు శ్రీశైలం,బాలయ్య,ఏం బలరాజ్, పరమేష్, బాలచంద్రం,రమేష్,శ్రీను,ఏ బాలరాజు,జె.నర్సింలు,గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# కంది పంట రైతులకు శాస్త్రీయ సాగుపై సూచనలు

### - షాబాద్ రైతు వేదికలో ఘనంగా అవగాహన సదస్సు

షాబాద్,ఆగస్టు 29(విజన్ ఆంధ్ర): కంది పంట సాగులో రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు పాటించాల్సిన పద్ధతులు, తెగుళ్ల నివారణ, పంట యాజమాన్యంపై షాబాద్ రైతు వేదికలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి విజయ చంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా. ఎంపిక చేసిన ఏడు గ్రామాలలో 225 మందికి 85 ఎకరాలలో 17 క్వింటాల కందులను రైతులకు పంపిణీ చేశారు. కంది పంట సాగులో నాణ్యమైన విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, సరైన సమయంలో విత్తడం, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, చీడపీడలు మరియు తెగుళ్ల నియంత్రణపై వ్యవసాయ అధికారులు పలు సూచనలు చేశారు. శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి హాజరై రైతులతో మాట్లాడారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచించే ఆధునిక సాగు పద్ధతులను అవలంబించి కంది పంటలో మంచి దిగుబడులు సాధించాలని సూచించారు..ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుజాత ,సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ కార్యాలయం టెక్నికల్ ఏ.డి.ఎ పద్మజ, చేవెళ్ల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సురేష్ బాబు , డా. దిలీప్ శాస్త్రవేత్త, ఎఫ్.పి.ఓ సి.ఈ.ఓ చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు అశోక్ ,ప్రభాకర్ రెడ్డి ,నవనిత స్వామి ,లావణ్య చెన్నయ్య ,పవని చెన్నయ్య ,సబితా గోవర్ధన్ రెడ్డి ,స్వరూప మహేందర్ గౌడ్ ,రాజేందర్ రెడ్డి ,శాంతమ్మ యాదయ్య ,నందీప్ ,నర్సింలు,మాణిక్యం,మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

